AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




aashithanews | akshithatelugudaily

సోమవారం, జనవరి 19, 2026 | సంపుటి : 16 సంచిక : 57 | పేజీలు : 12+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్



# వరద జలాలు ఒడిసిపట్టి

**ఖమ్మం... సూర్యాపేట జిల్లాల వరప్రదాయనిగా మున్నేరు-పాలేరు లింక్ కానెల్**



**రూ.162.54 కోట్లను మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వం**

**ఎన్నెస్పీ పరిధిలో 1.38 లక్షల ఎకరాలు, పాలేరు ఎగువన 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి....**

**ఖమ్మం, అక్షిత బ్యూరో :** ఏళ్లుగా బంగాళాఖాతం పాలవుతున్న మున్నేరు వరద జలాలను ఒడిసిపట్టి లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు ప్రజా ప్రభుత్వం నడుంబిగించింది. మున్నేరు నుంచి పాలేరుకు గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించి బంగారు పంటలు పండించేందుకు వీలుగా కాలువకు రూపకల్పన చేసింది. 4,500 క్యూసెక్కుల నీటి సరఫరా సామర్థ్యంతో నిర్మించనున్న కాలువ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఏదులాపురం వద్ద ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కాలువ నిర్మాణానికి రూ.162.54 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.... వరంగల్ జిల్లా పాకాల చెరువు వరదతో ఏర్పడే మున్నేరు నది ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్, చింతకాని మండలాల మీదుగా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి ఎన్టీఆర్ జిల్లా మున్నలూరు వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు, బుగ్గ వాగు మున్నేరులో కలుస్తాయి. ఈ రెండు వాగుల కలయికతో మున్నేరులో ప్రతి ఏటా వానా కాలంలో మున్నేరు ప్రవాహం భారీగా ఉంటుంది. తరచూ వరదలతో ఖమ్మం నగరంలోని శివారు ప్రాంతాలు నీట మునుగుతున్నాయి. మున్నేరు నుంచి ఏటా సుమారు 50 నుంచి 60 టీఎంసీలు కృష్ణా నదిలో కలిసి వృథాగా సముద్రం పాలవుతున్నాయి. ఈ నీటిని నాగార్జున సాగర్ ఆయకట్టుకు మిగతా 2లో..

# అయోధ్యలా భద్రాద్రి ప్రగతి

**మా మంత్రుల జోలికి రావొద్దు**

**మీడియాకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**

**మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్**

**మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు**

**తన వివరణ తీసుకోవాలని సూచన**

**సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం**

**బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు**

**ఖమ్మంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన**




**ఖమ్మం, అక్షిత బ్యూరో :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని మిగతా 2లో..

## 'గాజా శాంతి బోర్డు'లో సభ్యత్వంపై వివాదం..

**రూ.9 వేల కోట్ల ఫీజుపై వైట్ హౌస్ క్లారిటీ**

**గాజా శాంతి బోర్డులో సభ్యత్వానికి 1 బిలియన్ డాలర్లు అవసరమంటూ వార్తలు**

**ఈ ఆరోపణలను తప్పుదోవ పట్టించేవిగా పేర్కొన్న వైట్ హౌస్**

**ఇది శాశ్వత సభ్యత్వం కోసమే కానీ, కనీస రుసుము కాదని స్పష్టీకరణ**

02



## కాంగ్రెస్ పార్టీ గంజాయి మొక్క



**ఖమ్మం జిల్లా జరిగిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో బీజేపీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు**

**తెలంగాణ బీజేపీ చీఫ్**

02

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ పర్యవేక్షణకు యువ ఐపీఎస్ ఆఫీసర్లు!

**హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై రేవంత్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**కీలకమైన ట్రాఫిక్ విభాగాల్లోకి యువ ఐపీఎస్ అధికారుల నియామకం**

**సైబర్ క్రైమ్, డ్రగ్స్‌తో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం**

**హైదరాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లలో భారీ మార్పులు**

**అక్రమ ఇసుక రవాణా నిరోధానికి విజిలెన్స్ డీఐజీగా అభిషేక్ మహంతి**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల బలోపేతంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, నగరవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో పలువురు యువ ఐపీఎస్ అధికారులను కీలక స్థానాల్లో నియమించింది. ఈ బదిలీలపై తెలంగాణ డీజీపీ మిగతా 2లో..

## మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క

**నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి**

**కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం**

**తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన**

**దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య**

**టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ**



**ఖమ్మం, అక్షిత బ్యూరో :** తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ మిగతా 2లో..

## 'పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ విపక్షానికి ఒంటి నిండా విషమే': మంత్రి పొంగులేటి

**ఖమ్మం, అక్షిత బ్యూరో :** "పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉందని, వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాల, మద్దులపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రారంభం, జేఎన్టీయూహెచ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, పాలేరు లింక్ కెనాల నిర్మాణం కోసం శంకుస్థాపన దాదాపు రూ. 364కోట్ల మిగతా 2లో..



## ఒకసారి టచ్ చేసి చూడు.. దిమ్మతిరిగేలా బదులిస్తాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. "ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్రే.. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. ఆయన రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉంది. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులు మోస్తూ మిగతా 2లో..





## హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక 6 కోచ్‌ల రైళ్లు!

**మెట్రోలో రద్దీ తగ్గించేందుకు 6 కోచ్‌ల రైళ్ల ప్రతిపాదన**

**ప్రస్తుత 3 కోచ్‌ల స్థానంలో కొత్త రైళ్ల కొనుగోలుకు ప్లాన్**

**మొదట 10 రైళ్లను కొనాలని ప్రభుత్వానికి హెచ్ఎంఆర్ఎల్ ప్రతిపాదన**

**ఆర్థిక అంశాల మదింపునకు ఐడీబీఐ క్యాపిటల్ నియామకం**

02

## తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం... త్వరలో కొత్త చట్టం

**ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు**

**రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన**

**ప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభ్యంతరం**

**త్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు**




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్ "తెలంగాణ మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## 'గాజా శాంతి బోర్డు'లో సభ్యత్వంపై వివాదం..

**రూ.9 వేల కోట్ల ఫీజుపై వైట్ హౌస్ క్లారిటీ**

**ఈ ఆరోపణలను తప్పుదోవ పట్టించేవిగా పేర్కొన్న వైట్ హౌస్**

**ఇది శాశ్వత సభ్యత్వం కోసమే కానీ, కనీస రుసుము కాదని స్పష్టీకరణ**

**ట్రంప్ ఛైర్మన్‌గా, అమెరికన్ల ఆధిపత్యంతో బోర్డు ఏర్పాటు**

**గాజాలో శాంతిభద్రతల కోసం ప్రత్యేక అంతర్జాతీయ దళం నియామకం**

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన 'గాజా బోర్డ్ ఆఫ్ పీస్'లో సభ్యత్వం పొందాలంటే దేశాలు 1 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 9,087 కోట్లు) చెల్లించాల్సి ఉంటుందంటూ వచ్చిన వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే ఈ ఆరోపణలను వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. ఈ నివేదికలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, బోర్డులో చేరడానికి ఎలాంటి కనీస సభ్యత్వ రుసుము లేదని స్పష్టం చేసింది.

బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, ఈ బోర్డుకు సంబంధించిన ముసాయిదా చార్టర్‌లో ఈ విషయం ప్రస్తావించారు. బోర్డుకు తొలి ఛైర్మన్‌గా ట్రంప్ వ్యవహరిస్తారని, సభ్యులను ఆహ్వానించే అంశంపై ఆయనే తుది నిర్ణయం తీసుకుంటారని అందులో ఉంది. చార్టర్ అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోగా 1 బిలియన్ డాలర్లకు పైగా నగదు నిధులను అందించే దేశాలకు మూడేళ్ల సభ్యత్వ కాలపరిమితి వర్తించదని, వారికి శాశ్వత సభ్యత్వం లభిస్తుందని ఆ ముసాయిదాలో పేర్కొన్నట్టు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది.

ఈ కథనంపై స్పందించిన వైట్ హౌస్.. "ఇది తప్పుదోవ పట్టించేది. శాంతి బోర్డులో చేరడానికి కనీస సభ్యత్వ రుసుము లేదు" అని పేర్కొంది. "శాంతి, భద్రత, శ్రేయస్సు పట్ల లోతైన నిబద్ధతను ప్రదర్శించే భాగస్వామ్య దేశాలకు శాశ్వత సభ్యత్వం అందించేందుకే ఈ నిబంధన" అని వివరణ ఇచ్చింది.

కాగా, శుక్రవారం నాడు ట్రంప్ ఈ బోర్డు సభ్యుల వివరాలను ప్రకటించారు. ఇందులో తన అల్లుడు జారెడ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, వ్యాపార భాగస్వామి స్టీవ్ విట్కాఫ్ వంటి అత్యంత సన్నిహితులకు చోటు కల్పించారు. గాజాలో భద్రతను పర్యవేక్షించి, హమాస్ స్థానంలో కొత్త పోలీస్ దళాన్ని ఏర్పాటు చేసేందుకు 'అంతర్జాతీయ స్థిరీకరణ దళం' ఏర్పాటు చేసి, దానికి యూఎస్ మేజర్ జనరల్ జాస్పర్ జెఫర్స్‌ను అధిపతిగా నియమించారు. దీంతో పాటు ఈజిప్ట్, ఖతార్, యూఏఈ, టర్కీ ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక సలహా మండలిని కూడా ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ గంజాయి మొక్క

**తెలంగాణ బీజేపీ చీఫ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ఖమ్మం జిల్లా జరిగిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో బీజేపీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాజాగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పందించారు. తులసివనంలో కాంగ్రెస్ గంజాయి మొక్క లాంటిదని విమర్శించారు. దేశానికి కాంగ్రెస్‌తోనే ఎక్కువ ప్రమాదమని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పాలన మొత్తం అవినీతి, కుంభకోణాలే అని గుర్తుచేశారు. దేశంలో 12 ఏళ్లుగా ప్రధాని మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. సీపీఐ పార్టీ ఇప్పటికే జాతీయ హోదా కోల్పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ కూడా త్వరలో జాతీయ హోదా కోల్పోబోతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీపీఐ సభలో రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని కొట్టిపారేశారు. జాతీయ అంశాలపై ఏమాత్రం అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి కేంద్రంపై విమర్శలు చేశారని ఎద్దేవా చేశారు. ఈ దేశానికి బీజేపీనే శ్రీరామరక్ష అని తెలిపారు. ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయంటే అందుకు కారణం మోడీనే అని అన్నారు. కేంద్రంపై విమర్శలు చేసేముందు.. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి ఏంటో ఒకసారి రేవంత్ రెడ్డి చూసుకోవాలని రాంచందర్ రావు హితవు పలికారు.

## 'పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ విపక్షానికి ఒంటి నిండా విషమే': మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)
వ్యయంతో చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.

**ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది!**

అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, ట్విట్టర్ టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం అని అన్నారు. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలని, ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

**వృథా జలాలకు అడ్డుకట్ట.. సాగుకు భరోసా**

జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.

**కార్యకర్తలే నా బలం..**

తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మా కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.

## జువ్విచెట్టు తండాకు చెందిన సపావత్ శ్రీను మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

**తిరుమలగిరి(సాగర్),అక్షిత న్యూస్:** మండల పరిధిలోని జువ్విచెట్టు తండాకు చెందిన సపావత్ శ్రీను ఈ నెల 13వ తేదీన చేపలు పట్టేందుకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆచూకీ తెలవలేదని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఫిర్యాదు అందుకున్న తిరుమలగిరి సాగర్ ఎస్సై వీర శేఖర్ తీవ్ర గాలింపు చర్యలు చేపట్టి ఈ రోజు దొడ్డుల బావి తండా వాగులో సపావత్ శ్రీను మృతదేహాన్ని గుర్తించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి, మృతి కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## నాయకుని తండా లో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు



**తిరుమలగిరి(సాగర్),అక్షిత న్యూస్ :** మండలంలోని నాయకుని తండా లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు వారి విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మేరావత్ ముని నాయక్ మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూల విద్యాల నాయక్, ఉప సర్పంచ్ మోతిలాల్ నాయక్, వార్డ్ మెంబర్ బుజ్జి లక్ష్మణ్, సక్రు నాయక్, గ్రామ నాయకులు బిచ్యా నాయక్, సేవా నాయక్, హతిరాం, స్వామి,మున్ని, రంగా, టైగర్ నరసింహ, రవి, రామ, లక్ష్మాపరేంజ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలా భద్రాద్రి ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)


కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల టెండరుపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్‌ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు.

భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వరద జలాలు ఒడిసిపట్టి

(మొదటి పేజీ తరువాయి)
పాలేరు ఎగువన ఉన్న ఆయకట్టుకు మళ్లించి దానిని స్థిరీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఆ సంకల్పంలో నుంచి పుట్టిందే పుసుకున్నదే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్...

**మున్నేరు చెక్ డ్యాం నుంచి....**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరు గ్రామం వద్ద మున్నేరు నదిపై ఉన్న ప్రస్తుత చెక్‌డ్యామ్ నుంచి నీటిని మళ్లించి పాలేరు లింక్ కాలువకు తరలిస్తారు. మున్నేరు నది ప్రవాహ స్థాయి పాలేరు లింక్ కాలువ బెడ్ లెవల్ కంటే సుమారు 4 మీటర్లు ఎక్కువగా ఉంది. ఈ మున్నేరు-పాలేరు లింక్ కాలువ పూర్తిగా గ్రావిటీ ఆధారితం. ఈ గ్రావిటీ కాలువ పొడవు 9.600 కిలోమీటర్లు ఉంటుంది. ఈ కాలువ పనులకు ప్రభుత్వం ఉ.గా. తీ.వి. జీ.ఓ. 98తో



2025, మే 17వ తేదీన రూ.162.54 కోట్లకు పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ కాలువ ప్రవాహ సామర్థ్యం 4,500 క్యూసెక్కులు.

**పథకంతో ప్రయోజనాలు**

మున్నేరు పాలేరు లింక్ కెనాల్ పూర్తయితే ఖమ్మం జిల్లా పరిధిలో పాలేరు రిజర్వాయర్ దిగువన నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిధిలోని 1.38 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది. ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లోని పాలేరు రిజర్వాయర్ పైభాగంలో ఉన్న 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది. పాలేరు రిజర్వాయర్ ద్వారా భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం (జీఓ.?60) ద్వారా గోళీల దళ?ఏవ (భర్ఫ్) పరిధిలోని 76,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీటి సరఫరాకు అవకాశం కలుగుతుంది. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో గ్రామీణ తాగు నీటి సరఫరాకు 4.70 టీఎంసీలు కేటాయిస్తారు. ఈ పథకం పూర్తయితే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పరిధిలో ప్రభుత్వం చెల్లిస్తున్న విద్యుత్ వ్యయం ప్రతి ఏటా సుమారు రూ. 120 కోట్ల మేర తగ్గిపోతుంది. అలాగే పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న హైడల్ ప్లాంట్‌లో 2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుంది.

## మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)
సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కొత్తగా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు.

ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని ప్రశ్నించారు. ఆ కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు. కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం.

## తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజులకు కళ్లెం... త్వరలో కొత్త చట్టం

(మొదటి పేజీ తరువాయి)
ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025'ను సిద్ధం చేసింది. పురపాలక ఎన్నికల తర్వాత జరిగే కేబినెట్ సమావేశంలో ఈ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనల ప్రకారం, 8 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.

అయితే, ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏటా ద్రవ్యోల్బణం 5-6 శాతం పెరుగుతోందని, టీచర్ల జీతాలు, భవనాల అద్దెలు ఏటా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్లకు ఒకసారి 8 శాతం పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల మాదిరిగా పాఠశాలల్లో యాజమాన్య కోటా వంటి అదనపు ఆదాయ మార్గాలు ఉండవని వారు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగా ఏటా ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘంతో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు భేటీ కానున్నారు. అటు తల్లిదండ్రులకు ఉపశమనం, ఇటు విద్యాసంస్థల మనుగడ మధ్య ప్రభుత్వం ఎలాంటి మధ్యేమార్గం కనుగొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ పర్యవేక్షణకు యువ ఐపీఎస్ ఆఫీసర్లు!

(మొదటి పేజీ తరువాయి)
బి. శివధర్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ.. "నగర పాలనను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటి. అందులో భాగంగానే నగరవాసుల ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారాలు కనుగొనడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టాం" అని తెలిపారు. క్షేత్రస్థాయిలో మంచి పనితీరు కనబరిచిన యువ, డైనమిక్ ఐపీఎస్ అధికారులకు ట్రాఫిక్ విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని డీజీపీ గుర్తుచేశారు. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ, అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు.

ఈ బదిలీలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండతో పాటు కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. కొత్తగూడెం అదనపు ఎస్పీగా పనిచేసిన అవినాశ్ కుమార్‌ను హైదరాబాద్ ట్రాఫిక్-ఎ డీసీపీగా, ఉట్నూర్ అదనపు ఎస్పీగా ఉన్న కాజల్‌ను ట్రాఫిక్-ఎవి డీసీపీగా నియమించారు. ఆదిభట్ల జి. చందన దీప్తిని ఫ్యూచర్ సిటీ అదనపు కమిషనర్‌గా (అడ్మిన్ & ట్రాఫిక్), అభిషేక్ మహంతిని రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా నియమించారు.

## ఒకసారి టచ్ చేసి చూడు..

# దిమ్మతిరిగేలా బదులిస్తాం

(మొదటి పేజీ తరువాయి)
రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ, ప్రజాస్వామ్య ద్రోహి రేవంత్. ఎన్టీఆర్ జన్మభూమిగా దేశ, రాష్ట్ర దేశానికి సేవచేసిన వ్యక్తిని పాలించిన కాంగ్రెస్‌లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి రేవంత్. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహం చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్న కాంగ్రెస్ ద్రోహి రేవంత్. కంచె చేను మేసినట్టు తానే ముఖ్యమంత్రి అయి ఉండి, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ద్రోహి రేవంత్.

దేశవ్యాప్తంగా బీజేపీ సర్కారును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ ఉంటే.. రేవంత్ మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నాడు. దీనికి తోడు టీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపించడం. వీటి వెనుక మతలబు ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ శత్రువులైన బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. పగలు రాహుల్ గాంధీ జపం.. రాత్రి బీజేపీ, టీడీపీ దోస్తీ.. రేవంత్ రాజకీయ యాత్ర మొత్తం గురువు



చంద్రబాబు కనుసన్నలలోనే సాగుతున్నది. సోనియా గాంధీ ఇచ్చిన సీఎం పదవిని అనుభవిస్తూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమలం చెంతన, కమలానికి కాపు కాస్తున్న బాబు చెంతన చేరడం రేవంత్ ద్రోహబుద్ధికి పరాకాష్ట. ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. ఇది నేరాన్ని ప్రోత్సహించడమే అవుతుంది.

పోలీస్ శాఖకు ధైర్యం ఉందా? శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది?. సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారు?. చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా?. రాజకీయంగా ఎదుర్కోలేక, భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనం. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. బీఆర్‌ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్ దిమ్మతిరిగేలా బదులిస్తాం. క్షేత్రస్థాయిలో ప్రజలు చేతనే గుణపాఠం నేర్పుతాము. తెలంగాణలో రాజ్యాంగం అమలవుతోందా లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా?' అని హరీష్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక 6 కోచ్‌ల రైళ్లు!

**మెట్రోలో రద్దీ తగ్గించేందుకు 6 కోచ్‌ల రైళ్ల ప్రతిపాదన**

**ప్రస్తుత 3 కోచ్‌ల స్థానంలో కొత్త రైళ్ల కొనుగోలుకు ప్లాన్**

**మొదట 10 రైళ్లను కొనాలని ప్రభుత్వానికి హెచ్‌ఎంఆర్ఎల్ ప్రతిపాదన**

**ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం**

**ఆర్థిక అంశాల మదింపునకు ఐడీబీఐ క్యాపిటల్ నియామకం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు త్వరలో ఊరట లభించనుంది. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న మూడు కోచ్‌ల రైళ్ల స్థానంలో ఆరు కోచ్‌ల రైళ్లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ మేరకు తొలి దశలో 10 కొత్త ఆరు కోచ్‌ల రైళ్లను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

ప్రస్తుత రద్దీ సమయాల్లో మూడు కోచ్‌ల రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా ఆరు కోచ్‌ల రైళ్లు అందుబాటులోకి వస్తే, ఒకే ట్రిప్పులో ప్రయాణించే వారి సంఖ్య రెట్టింపు అవుతుంది. దీంతో ప్లాట్‌ఫామ్‌పై నిరీక్షణ సమయం తగ్గడమే కాకుండా, ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే గ్లోబల్ టెండర్లను పిలిచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

మరోవైపు ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ కూడా వేగవంతమైంది. ఈ బదిలీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను పరిశీలించేందుకు ఐడీబీఐ క్యాపిటల్‌ను ఆర్థిక సలహాదారుగా నియమించింది. మెట్రో ఆస్తులు, అప్పులు, నిర్వహణ ఖర్చులపై ఆ సంస్థ వారం రోజుల్లో ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. స్వాధీన ప్రక్రియ పూర్తికాగానే, ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త కోచ్‌ల కొనుగోలును పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

**సీఎం రేవంత్ రెడ్డి**

**నర్సింగ్ కళాశాలలో జపనీస్ జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు**

**108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన**

**162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం**

**19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం**

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

విద్య వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు.పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం

మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు.అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు.

విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.జపాన్ జర్మనీ దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.



మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్ జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్ జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు.నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని దీనికి సహకరించిన ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి మల్లు రవి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ మట్టా రాగమయి కోరం కనకయ్య పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు మువ్వా విజయ్ బాబు నాయుడు సత్యనారాయణ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అదనపు కలెక్టర్లు డా. పి శ్రీజ పి శ్రీనివాస రెడ్డి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నుంచి పురపాలికగా 42 ఏళ్లుగా "మిర్యాల" ఏలుబడి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**




మిర్యాలగూడ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన 42 సంవత్సరాలలో ప్రజా ప్రతినిధులు 30 సంవత్సరాలు పరిపాలించగా, ప్రత్యేక అధికారులు సుమారు 12 సంవత్సరాలు పరిపాలించారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అనంతరం 2సంవత్సరాలు ప్రత్యేక అధికారులు నాగలింగం, దశరథం, ఎన్నికల అనంతరం మార్చి 18, 1987 నుండి మార్చి 7,1992వరకు టీడీపీకి చెందిన డి.మంగ్యానాయక్ చైర్మన్ గా, మార్చి 27 1995నుండి 26 మార్చి 2000వరకు టిడిపికి చెందిన గార్లపాటి నిరంజన్ రెడ్డి, 29 మార్చి 2000 నుండి 29 మార్చి 2005 వరకు టిడిపికి చెందిన చిల్లంచర్ల విజయకుమార్, స్పెషల్ ఆఫీసర్ పాలన అనంతరం 30సెప్టెంబర్ 2005 నుండి 29సెప్టెంబర్ 2010 వరకు కాంగ్రెస్ కు చెందిన మెరుగు రోశయ్య, 30 సెప్టెంబర్ 2010నుండి 24జూలై 2012వరకు ఆర్డీఓ డి. సంజీవరెడ్డి స్పెషల్ ఆఫీసర్ గా, 25 జూలై 2012 నుండి 2 జూలై 2014 వరకు ఆర్డీఓ డి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికలు జరిగిన అనంతరం 3 జూలై 2014 నుండి 2 జూలై 2019 వరకు బిఆర్ఎస్ కు చెందిన తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, 3జూలై 3 2019 నుండి డిసెంబర్ 22, 2019 వరకు ఆర్డీఓ జగన్నాధరావు ప్రత్యేక అధికారిగా, డిసెంబర్ 22, 2019 నుండి 27 జనవరి 2000వరకు ఆర్డీఓ రోహిత్ సింగ్ ప్రత్యేక అధికారిగా ఎన్నికల అనంతరం జనవరి 27, 2020 నుండి 26 జనవరి 2025వరకు బిఆర్ఎస్ నుండి గెలుపొందిన తిరునగరు భార్గవ్ చైర్మన్ గా ఉన్నారు. 27జనవరి 2025 నుండి నేటివరకు స్పెషల్ ఆఫీసర్లుగా ఐఎఎస్ అధికారులు జె. శ్రీనివాస్, ఎం.నారాయణ్ అమిత్ ల కొనసాగారు, తర్వాత ప్రస్తుతం నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి కొనసాగుతున్నారు. ఎన్నికల అనంతరం స్పెషల్ ఆఫీసర్ల పాలన పూర్తయ్యి నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టనుంది.

## విశ్వకర్మ పారిశ్రామిక సహకార సంఘం భవనంలో సభ్యులకు లేబర్ కార్డును అందించిన అధ్యక్షులు చెన్నోజు నరేంద్ర చారి



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం భవనంలో అధ్యక్షులు చెన్నోజు నరేందర్ చారి ఆధ్వర్యంలో లేబర్ కార్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ లేబర్ కార్డు ప్రతి ఒక్కరికి జీవితం లో అవసరమని లేబర్ కార్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ చారి, ఉపాధ్యక్షులు దేవరకొండ సత్యనారాయణ చారి, కోశాధికారి రాళ్ల బండి శ్రీధర్ చారి, ఉపాధ్యక్షులు దేవరకొండ సత్యనారాయణ ఉప్పల జ్ఞానేశ్వర్ గౌరవ అధ్యక్షులు కట్కమోజు ప్రతాప్ చారి, చెన్నోజు బ్రహ్మచారి, కూర ఎలా సుదర్శన్ చారి భాషాపరచక్రపాణి గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు సహాయ కార్యదర్శులు మీడియా ప్రతినిధులు కూరెళ్ళ మల్లేశం చారి, కట్కమోజు నరసింహ చారి, వీరవల్లి రమేష్ చారి ప్రచార కార్యదర్శులు సలహాదారులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన క్లాస్మేట్స్

**గ్రామ అభివృద్ధిలో క్లాస్మేట్స్ భాగస్వాములు కావాలి : సర్పంచ్ దున్న శ్రీనివాస్.**

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



నడిగూడెం గ్రామాభివృద్ధికి క్లాస్మేట్స్ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం నందు 1988 -89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వా విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో గుండు విజయరామరాజు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నడిగూడెం గ్రామ సర్పంచ్ ఎన్నికైన దున్నా శ్రీనివాస్ స్వర్ణ దంపతులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో క్లాస్మేట్స్ నన్ను సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది, సన్మానించిన క్లాస్మేట్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.క్లాస్మేట్స్ అందరూ సహాయ, సహకారాలు అందిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శకుంతల,కొండలమ్మ, సైదావతి,రజియా గురువారెడ్డి,ఉపేందర్, ఆనంద భాస్కర్, రియాజ్, వెంకటరమణ, రమేష్,సురేందర్ రెడ్డి, లోకేష్,బాలాజీ,మహమ్మద్ ముజీబ్, నరసింహారావు, గురుస్వామి, ఇస్మాయిల్,లింగయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గుండంలో జారిపడి వివాహిత మృతి

**దేవుడి దర్శనం కోసం వెళ్లి అనంత లోకాలకు...**

**గ్రామంలో విషాద ఛాయలు**

**కూతురి పుట్టిన రోజున తల్లి మరణం**

**వలిగొండ/ అక్షిత న్యూస్:**



కూతురు పుట్టినరోజు సందర్భంగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు గుండంలో కాళ్లు కడుక్కుంటుండగా గుండంలో జారీ పడి వివాహిత మృతి చెందిన సంఘటన వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో చోటు చేసుకుంది..కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరి గుట్ట మండలం మల్లాపురం కి చెందిన కర్రె లాస్య (27) సంక్రాంతి సందర్భంగా తన తల్లి గారి ఊరైన పులిగిల్ల గ్రామానికి వచ్చింది.ఆదివారం ఆమె కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా గ్రామం లోని రామలింగేశ్వరస్వామినీ దర్శించేందుకు వెళ్ళి గుట్ట పైన ఉన్న గుండంలో కాళ్లు కడుగుతుండగా జారి పడటంతో గమనించిన స్థానికులు బయటకి తీసి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.... దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి... మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. చనిపోయే ముందు రాముని గుట్ట పైకి ఎక్కుతున్న క్రమంలో తన నాన్నతో తీసిన వీడియో ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేయడంతో వీడియో చూసిన పలువురినీ కంట తడి పెట్టిస్తుంది...

## చందా నగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

యుగ పురుషుడుస్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని సుబ్బారావు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దగల శంకర్ నగర్ పార్కు నందు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, తిరుమల రావు , హరిబాబు, రాఘవరావు , భాస్కర రావు , బసవరాజు లక్ష్మణరావు గారు శ్రీనివాస రావు గారు ఇంకా అనేకమంది ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలుగుదేశం పార్టీ చందానగర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మామునూర్ నాల్గవ పటాలంలో అధికారులు, సిబ్బంది కోసం నూతనంగా నిర్మించిన గృహ సముదాయంతో పాటు బ్యాడ్మింటన్ క్రీడ ఆడిటోరియాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి బి. శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. డిజిపిని కలసినవారిలో వరంగల్ కమిషనరేట్ డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, మామునూర్ ఏసీపీ వెంకటేష్ లు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభం



**వలిగొండ/ అక్షిత న్యూస్:**

26 జనవరి 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైల్వే సంస్థ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో భాగంగా చిట్యాల నుండి బొమ్మాయి పల్లి వరకు పనిచేసే రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ మధ్య రైల్వే పిడబ్ల్యుఐవై/ సిటీ వైఎల్ రామ్ భద్ర రావు హాజరయ్యారు. అనంతరం వలిగొండలో క్రికెట్ ఆటలు పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ కాసాని ప్రసాద్ ట్రెజరర్ మామిడి కృష్ణ రైల్వే ఇంజనీరింగ్ మెంబర్స్ కర్రె బిక్షపతి రైల్వే ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# రూ.2లకే కిలో బియ్యం..

**ఆ ఘనత ఎన్టీఆర్కే దక్కుతుంది**

**టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎం ఫజల్, బత్తుల సత్తయ్య**

**రామన్నపేట పట్టణంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు , పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామన్నపేట పట్టణంలో ఏరియా హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎం ఫజల్ బత్తుల సత్తయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు లభించాయన్నారు. ఎన్టీఆర్.. తెదేపాను ప్రాంతీయ పార్టీగా స్థాపించిన అనతికాలంలోని ప్రజలకు చేరువై ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రూ. 2లకే కిలా బియ్యం అందించిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను



నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని , తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, గంజి వీరయ్య, కట్ట మహేందర్, ఎండి సువియాన్, లింగస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నల్గొండ జిల్లా క్రీడాకారులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా తాండూరులో ఉన్న సెయింట్ మార్క్స్ పాఠశాలలో జనవరి 18 ఆదివారం రోజున నిర్వహించిన ఐదవ జాతీయస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ సెలక్షన్ లో నల్గొండ జిల్లా కు చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులలో సీనియర్ విభాగంలో గంగపురం రాము (ఉరుమడ్ల), ఎలుగు చంద్రశేఖర్ (చిట్యాల) , జూనియర్ విభాగంలో ఎస్.కె నాగూర్ వల్లి (నార్కట్ పల్లి), సబ్ జూనియర్ విభాగంలో గాదగగొని నాగరాజు (చిట్యాల) షూటింగ్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరగబోయే జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను తాండూర్ డిఎస్పి అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ




షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాసులు, కార్యదర్శి ఐలయ్య, వికారాబాద్ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాము, సెక్రటరీ ఎం రాములు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

రిజర్వేషన్లపై రచ్చ. పుర పోరుకు సర్వం సిద్ధం. మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వాటిపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతోంది. స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలో రిజర్వేషన్లు అనేవి కేవలం పరిపాలన కోసం మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య వికాసానికి కీలక సాధనంగా మారాయి. అలాంటి రిజర్వేషన్ల ఖరారులో తాజాగా చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు రాజకీయ వర్గాలతో పాటు విజ్ఞులు, ప్రజ్ఞులు, సామాజిక విశ్లేషకుల మధ్య కూడా లోతైన చర్చకు దారి తీశాయి. తాజా రిజర్వేషన్ల ఖరారులో గమనించదగిన అంశం ఏమిటంటే, చాలాచోట్ల పురపాలికల తొలి సాధారణ ఎన్నికల్లో ఏయే స్థానాలు ఏ కేటగిరీకి రిజర్వ్ అయ్యాయో, అవే స్థానాలు మళ్లీ అదే కేటగిరీకి ఖరారవడం. ముఖ్యంగా మహిళలు, బీసీ రిజర్వేషన్లలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఒక కేటగిరీకి స్థిరీకరించిన సీట్ల సంఖ్యను తీసుకుని, మొత్తం స్థానాలకు చిట్టీలు వేసి మహిళల స్థానాలను ఖరారు చేయడం ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం. సాంకేతికంగా ఇది చట్ట నిబంధనలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ, గత ఎన్నికల అనుభవాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల సమస్యలు తలెత్తినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లో కనీసం 50 శాతం రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రశంసనీయం. గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన చైర్మన్, మేయర్ స్థానాలు ఈసారి కూడా మహిళలకే రావడం వల్ల, అదే ప్రాంతాల్లో వరుసగా మహిళా రిజర్వేషన్ కొనసాగుతోంది.

జనాభా గణాంకాలు, సామాజిక నిర్మాణం కాలక్రమేణా మారుతున్నప్పటికీ, డ్రా ప్రక్రియలో గత కేటాయింపులను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అదే వర్గానికి మళ్లీ మళ్లీ రిజర్వేషన్ రావడం గమనార్హం. గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన సీట్లను స్పష్టంగా గుర్తించి, ఈసారి డ్రా ప్రక్రియలో వాటిని పక్కనపెట్టి, మిగిలిన సీట్ల నుంచే మహిళా రిజర్వేషన్ ఖరారు చేయాల్సింది. రిజర్వేషన్ల ఖరారు రాజకీయ పార్టీల వ్యూహాలపై కూడా ప్రభావం చూపుతోంది. కొన్ని పార్టీలు తమ బలమైన స్థానాలు తిరిగి అదే కేటగిరీకి రిజర్వ్ కావడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మరికొన్ని పార్టీలు మాత్రం మహిళా లేదా బీసీ అభ్యర్థులను సిద్ధం చేసుకుని దీన్ని అవకాశంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. డ్రా ప్రక్రియ వల్ల కొన్ని స్థానాలు పదేపదే అవే కేటగిరీకి వెళ్లడం వల్ల 'డ్రా ఉన్నా మార్పు లేదు' అన్న భావన ప్రజల్లో బలపడే ప్రమాదం ఉంది. రిజర్వేషన్ల ఖరారులో రాజ్యాంగ, చట్టపరమైన నిబంధనలను పాటించడం ఎంత ముఖ్యమో, సామాజిక న్యాయ స్ఫూర్తిని విస్తృతంగా అమలు చేయడం కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం అమలైన

> రిజర్వేషన్లపై రచ్చ. పుర పోరుకు సర్వం సిద్ధం. మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వాటిపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతోంది. స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలో రిజర్వేషన్లు అనేవి కేవలం పరిపాలన కోసం మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య వికాసానికి కీలక సాధనంగా మారాయి. అలాంటి రిజర్వేషన్ల ఖరారులో తాజాగా చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు రాజకీయ వర్గాలతో పాటు విజ్ఞులు, ప్రజ్ఞులు, సామాజిక విశ్లేషకుల మధ్య కూడా లోతైన చర్చకు దారి తీశాయి. తాజా రిజర్వేషన్ల ఖరారులో గమనించదగిన అంశం ఏమిటంటే, చాలాచోట్ల పురపాలికల తొలి సాధారణ ఎన్నికల్లో ఏయే స్థానాలు ఏ కేటగిరీకి రిజర్వ్ అయ్యాయో, అవే స్థానాలు మళ్లీ అదే కేటగిరీకి ఖరారవడం. ముఖ్యంగా మహిళలు, బీసీ రిజర్వేషన్లలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఒక కేటగిరీకి స్థిరీకరించిన సీట్ల సంఖ్యను తీసుకుని, మొత్తం స్థానాలకు చిట్టీలు వేసి మహిళల స్థానాలను ఖరారు చేయడం ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం. సాంకేతికంగా ఇది చట్ట నిబంధనలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ, గత ఎన్నికల అనుభవాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల సమస్యలు తలెత్తినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# రిజర్వేషన్లపై రచ్చ!

## పుర పోరుకు సన్నద్ధం

విధానం చట్టపరంగా సరైనదే అయినా, విధాన పరంగా మరింత సున్నితమైన ఆలోచన అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ల విషయంలో 'రొటేషన్' సూత్రాన్ని మరింత కఠినంగా అమలు చేయాలన్న సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా ఉండాలంటే, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం. గత ఎన్నికల్లో ఏయే స్థానాలు ఏ కేటగిరీకి కేటాయించారో స్పష్టంగా జాబితా రూపొందించి, వీలైనంత వరకు వాటిని తదుపరి డ్రాల్లో పక్కన పెట్టాలి. పూర్తిగా తప్పించలేని సందర్భాల్లో కనీసం పునరావృతం అయ్యే సీట్ల సంఖ్యను పరిమితం చేయాలి. జనాభా గణాంకాలు, సామాజిక మార్పులను తరచూ నవీకరించి, వాటి ఆధారంగా రిజర్వేషన్ నమూనాలను సవరించాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి సాధనాలు కావాలి కాని పునరావృతానికి ప్రతీకలు కాకూడదు. తాజా మున్సిపల్ రిజర్వేషన్ల




ఖరారు అనుభవం ఈ సత్యాన్ని మరోసారి గుర్తు చేసింది. సమాన అవకాశాలు, విస్తృత ప్రతినిధిత్వం, కొత్త నాయకత్వ వికాసం అనే లక్ష్యాలు సాకారం కావాలంటే రిజర్వేషన్ల విధానంలో కాలానుగుణమైన మార్పులు తప్పనిసరి. అప్పుడే స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలు ప్రజాస్వామ్యానికి నిజమైన పునాదులుగా నిలుస్తాయి.

---

## సేవాలాల్ మహారాజ్ తండా సర్పంచ్ దంపతులపై దాడి

**ఘటనలో సర్పంచ్ భర్తకు గాయాలు ఆసుపత్రిలో చికిత్స**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం ఎస్సై శాతరాజు ప్రశాంత్**



**అక్కన్నపేట అక్షిత ప్రతినిధి**

అక్కన్నపేట మండలం సేవాలాల్ మహారాజ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ జరుపుల సునీత రాజు నాయక్ దంపతులపై ఆ గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసిన సంఘటనలో సర్పంచ్ భర్త కు గాయాలయ్యాయని దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని. అక్కన్నపేట ఎస్సై శాతరాజు ప్రశాంత్ అన్నారు. గ్రామస్తులు, సర్పంచ్ సునీత తెలిపిన వివరాల ప్రకారం గ్రామపంచాయతీ స్థలం విషయంలో మాపై కక్ష కట్టి దాడి చేశారని అన్నారు. గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించాలని వారు చూశారని, దాన్ని అడ్డుకున్నందుకే నాపై, నా భర్త పై దాడికి దిగారని సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తండాలో నేను గెలిచినప్పటి నుంచి సూటిపోటి మాటలతో హింసిస్తున్నారని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన నాకు ప్రభుత్వం న్యాయం చేసి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఎస్సైని కోరారు. నాకు నా భర్తకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం

**ములకలపల్లి రాములు**

**అక్షిత న్యూస్ మునగాల**



మునగాల 2005లో యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో జిరాంజీ పథకం తీసుకురాటం ఇది పేదల వ్యతిరేకమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు ఆదివారం సాయంత్రం మునగాల మండల జాతాకు ఘన స్వాగతం పలికారు అనంతరం రాములు మాట్లాడుతూ మాత్మ గాంధీ జాతీయ ఉపాధి చట్ట రక్షణ కోసం ప్రజలందరూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు మోడీ అనుసరిస్తున్న రైతాంగ కార్మిక విధానాలను ప్రతికటిస్తూ ప్రజలందరూ ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలు అప్పచెప్పేందుకు మోడీ తాతల దుతున్నారని ఆయన విమర్శించారు మోడీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ యొక్క జాతరలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నమ్మాది వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జానయ్య వ్యవసాయం సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సరికొండ నాగరాజు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వినోద్ వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిన్నెర వెంకన్న గడ్డ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కళాకారుల పోరుదీక్ష గోడ పత్రిక విడుదల




**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**

ఆదివారం మద్దూర్ మండల కేంద్రం లో తెలంగాణ ఉద్యమం కళాకారుల సంఘము ఆధ్వర్యంలో పోరుదీక్ష కు సంబందించిన గోడ పత్రిక,కర పత్రికలను మద్దూర్ మండల ఇంచార్జి దుబాయ్ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ నెల 20వ తేదీ న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర ఉన్న ధర్నా చౌక్ కళాకారుల పోరుదీక్ష కార్యక్రమం ఉంటుందని,కొడంగల్ నియోజకవర్గంలోని కవులు, కళాకారులూ సంఖ్యలో వెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయలని కోరారు.

**కళాకారుల డిమాండ్స్**

1.తెలంగాణ సాంస్కృతిక సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలను వెంటనే భర్తీ చెయ్యాలి

2.ఉద్యమంలో పనిచేసి వృద్ధాప్యంలో ఉన అర్హులైన కళాకారులకు వృద్ధిఃప్య పింఛను పదివేల రూపాయలు ఇవ్వాలి. 3.తెలంగాణ ఉద్యమంలో పనిచేసి ఇంటి స్థలం కూడా లేని నిరుపేద కళాకారులకు 250 గజాల స్థలాని ఇవ్వాలి. 4.తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున కవులు కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం చే ఐడెంటి కార్డు ఇచ్చి వారికి ఉచిత రవాణా సౌకర్యాలను కల్పించాలి. 5. ఇల్లు లేని నిరుపేద కళాకారులకు ప్రతి నియోజకవర్గంలో కవులు కళాకారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. 6.తెలంగాణలో ఉన కవులు కళాకారులకు 10,00,000 లక్షల ఆరోగ్య భద్రత ఉచిత హెల్త్ కార్డులు అందజేయాలి. 7.తెలంగాణ సకల కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలి.ఈ కార్యక్రమం లో కళాకారుల పాల్గొన్నారు.

---

# లేబర్ కోడ్స్,విబి రామ్ పథకం చట్టాలు రద్దుకై జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

**గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**



బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం జరగబోయే నారాయణపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ,ప్రదర్శనలో ఔట్సోర్సింగ్ కార్మికులు,అంగన్వాడి,ఆశ,మిడ్ డే మీల్స్ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్,మున్సిపల్ వర్కర్స్,వివో ఏలు,ఆర్పీలు,ఆటో కార్మికులు,హామాలీలు, భవనిర్మాణ కార్మికులు, ప్లంబర్సు,జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు రేపు జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వ విధాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమస్యలు తెలియజేశారు.

11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ప్రజా సంక్షం ఇస్తూనే కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీ ని ఇచ్చింది.అంతేకాకుండా 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం జరిగింది. కనీస వేతనాలు అడగకుండా, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా,పి ఎఫ్,ఈ ఎస్ ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా మోదీ ప్రభుత్వానికి నిదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక హక్కులను కాలరాస్తూ 8 గంటల నుండి 12 గంటల వరకు పని పెంచడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేగాకుండా 2025 లో వామపక్ష ల పోరాటాల ఫలితంగా జాతీయ ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.కానీ ఇప్పుడు ఈ పనిలో దళితులు మైనార్టీలు బీసీలు, మధ్యతరగతి కుటుంబాలు పనిచేస్తున్నాయి.పని లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ఇవాళ కేంద్రం రాష్ట్రాల పైన రుద్దడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తా ఉంది ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తక్షణమే దాని ఉపశమించుకోవాలని నూతన విద్యుత్ సవరణ చట్టం తీసుకురావడం జరిగింది. దాన్ని కూడా రద్దు చేసుకోవాలని ఈ నాలుగు చట్టాలను తక్షణమే రద్దు చేసుకోవాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే 19 ర్యాలీలో ప్రదర్శనలో అధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అశోక్ , రైతు సంఘం మండల నాయకులు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

---

## తెలుగుఖ్యాతి ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్

**ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన టిడిపి నాయకులు**

**పటేల్,పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఏకైక పార్టీ టిడిపి,మా నాయకుడు ఎన్టీఆర్ టిడిపి నేత రాముల యాదవ్**

**టిడిపి మండల అధ్యక్షులు లింగారెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప**



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం మాజీ ఉపాధ్యక్షుడు రాముల యాదవ్ మాట్లాడుతూ.. అన్నా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం తొమ్మిది నెలలకి అధికారం చేపట్టి పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు రెండవ స్వాతంత్రం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీతెలుగు వారి కీర్తి ప్రతిష్టలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన ఉన్నత వ్యక్తి మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను చట్టసభలకు పంపిన పార్టీ ఏకైక తెలుగుదేశం పార్టీ అని,తెలుగుదేశం పార్టీని హైదరాబాద్ నడిగడ్డలో స్థాపించిన పార్టీ దీనికి కొందరు స్వార్థపరులు ఆంధ్ర పార్టీ అని ముద్ర వేయడం సరికాదన్నారు.తెలుగుదేశం పార్టీ అనేది తెలుగువారిది, తెలుగువారు ఎక్కడ ఉన్న అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుంది.రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు.అనంతరం దామరగిద్ద మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పులిహోర పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో టిడిపి దామరగిద్ద మండల అధ్యక్షుడు లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మొగులప్ప, ఈరన్న గౌడ్,నారాయణ, నరసప్ప,కనకప్ప,వి.రమేష్, అశోక్,రాములు,తిప్పణ,వి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి బాటలు వేయాలి

**గ్రామ యువత ప్రభుత్వ జాబ్స్‌కు సన్నదం కావాలి**

**క్రీడల వైపు అడుగులు వేయాలి**

**స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి**

**ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి**

**నూతన పాలకవర్గం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఎంప్లాయిస్ అసోసియేషన్ నీర్నెముల వారి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, పాలకవర్గానికి ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషియన్‌గా , ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి మాట్లాడుతు యువత చెడు అలవాట్లు వైపు వెళ్లకుండ సన్మార్గంలో నడవాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న ఊరికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, బోగోజు భాస్కర చారి, ముత్యాల బిక్షపతి, చల్ల ఆనంద్,నాగటి సోములు, నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య, ఎఘూషి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్‌కు ఐసీసీ ముందస్తు ఏర్పాట్లు




**భారత్‌లో టీ20 ప్రపంచకప్..**

**పాక్ సంతతి ఆటగాళ్ల వీసాలపై రంగంలోకి దిగిన ఐసీసీ**

**వివిధ దేశాల తరపున ఆడుతున్న పాక్ సంతతి ఆటగాళ్ల వీసాలపై దృష్టి**

**ఇంగ్లండ్, నెదర్లాండ్స్ ఆటగాళ్లకు ఇప్పటికే వీసాలు మంజూరు**

**మిగతా వారికి వచ్చే వారం అపాయింట్‌మెంట్లు ఖరారు**

**జనవరి 31 లోగా ప్రక్రియ పూర్తి చేసేందుకు ఐసీసీ చర్యలు**

**న్యూఢిల్లీ:** భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు సంబంధించి ఐసీసీ కీలక చర్యలు చేపట్టింది. టోర్నీలో పాల్గొనే వివిధ దేశాల జట్లలో ఉన్న పాకిస్థాన్ సంతతికి చెందిన 42 మంది ఆటగాళ్లు, అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీసాలు అందేలా చూస్తోంది. చివరి నిమిషంలో తలెత్తే సమస్యలను నివారించేందుకే ఐసీసీ ఈ బాధ్యతను తీసుకుంది.

ఇంగ్లండ్ జట్టులోని పాక్ సంతతికి చెందిన స్పిన్నర్లు ఆదిల్ రషీద్, రెహాన్ అహ్మద్, పేసర్ సాకిబ్ మహమూద్‌లకు ఇప్పటికే వీసాలు మంజూరైనట్లు మీడియా వర్గాలు తెలిపాయి. వీరితో పాటు కెనడా సహాయక సిబ్బందిలోని షా సలీం జాఫర్‌కు కూడా క్లియరెన్స్ లభించింది.

అమెరికా జట్టులో అలీ ఖాన్, షాయన్ జహంగీర్, నెదర్లాండ్స్‌లో జుల్ఫికర్ సాకిబ్ వంటి పాక్ మూలాలున్న ఆటగాళ్లు ఉన్నారు. ప్రస్తుతం యూఏఈ, అమెరికా, ఇటలీ, బంగ్లాదేశ్, కెనడా జట్లలోని పాక్ జాతీయత లేదా సంతతికి చెందిన మిగతా ఆటగాళ్లు, అధికారుల వీసాల ప్రక్రియ కొనసాగుతోంది. వచ్చే వారం ఆరంభంలోనే వీరికి వీసా అపాయింట్‌మెంట్లు ఖరారు కావడంతో, ప్రక్రియ చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. వీసాల జారీకి ఈ నెల 31ని గడువుగా నిర్ణయించారు. సాధారణంగా పాకిస్థాన్ సంతతికి చెందిన వారు భారత వీసా కోసం దరఖాస్తు చేసుకుంటే ఎక్కువ పరిశీలన ఉంటుంది, ప్రక్రియ ఆలస్యమవుతుంది. ఈ నేపథ్యంలోనే ఐసీసీ ముందుగానే రంగంలోకి దిగింది. ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లోని భారత హైకమిషన్లతో ఐసీసీ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఫిబ్రవరి 7న టోర్నమెంట్ ప్రారంభమయ్యే నాటికి లాజిస్టిక్స్ పరంగా అన్ని జట్లు సన్నద్ధంగా ఉండేలా చూడటమే లక్ష్యంగా ఐసీసీ శ్రమిస్తోంది.

## ఆస్ట్రేలియా పర్యటనకు డబ్ల్యూపీఎల్ స్టార్..

**వన్డే, టీ20లకు ఎంపికైన స్పిన్ సంచలనం..!**



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ విజేత భారత జట్టు తొలి విదేశీ పర్యటనకు సిద్ధమవుతోంది. ఇటీవలే శ్రీలంకను వైట్‌వాష్ చేసిన టీమిండియా.. ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఇప్పటికే షెడ్యూల్ ఖరారు కావడంతో ఆదివారం వన్డే, టీ20లకు స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన డిప్యూటీగా 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. ఈమధ్యే శ్రీలంకపై తిప్పేసిన వైష్ణవీ శర్మ వన్డే, టీ20లకు ఎంపికవ్వగా.. డబ్ల్యూపీఎల్‌లో చెలరేగి ఆడుతున్న గుజరాత్ జెయింట్స్ హిట్టర్ భారతి ఫుల్‌మాలి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చింది.

శ్రీలంకపై వికెట్లతో మెరిసిన వైష్ణవీ శర్మ వన్డే, టీ20 స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్‌లో భారీ సిక్సర్లతో రెచ్చిపోతున్న భారతి ఫుల్‌మాలి జాతీయ జట్టులోకి తొలిసారి ఎంపికైంది. డబ్ల్యూపీఎల్‌లో వికెట్ల వేట కొనసాగిస్తున్న శ్రేయాంక పాటిల్ పొట్టి ఫార్మాట్ స్క్వాడ్‌లోకి దూసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్‌లో ఆల్‌రౌండర్‌గా.. డబ్ల్యూపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతున్న అమన్‌జోత్ కౌర్ రెండు ఫార్మాట్లకు ఎంపికైంది. అయితే.. ఏకైక టెస్టుకు స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంది.

భారత వన్డే స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), జి.కమలిని(వికెట్ కీపర్), స్నేహ్ రానా, దీప్తి శర్మ, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, అమన్‌జోత్ కౌర్, కష్వీ గౌతమ్, రేణుకా సింగ్, శ్రీచరణి, వైష్ణవీ శర్మ, క్రాంతి గౌడ్.

## ఇటలీ జట్టులో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్..

**అన్నదమ్ములకు వరల్డ్‌కప్ బెర్తు..!**




**న్యూఢిల్లీ:** పొట్టి ప్రపంచకప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించిన ఇటలీ పెద్ద జట్లకు షాకిచ్చేందుకు సిద్ధమవుతోంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మొదలవ్వనున్న మెగాటోర్నీ కోసం ఆ దేశ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. వెనే మ్యాడ్‌సెన్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఆదివారం సెలెక్టర్లు వెల్లడించారు. అయితే.. క్వాలిఫయర్స్‌లో ఇటలీని సమర్థంగా నడిపించి.. ప్రపంచకప్ బెర్తు కట్టబెట్టిన జో బర్న్స్‌కు మాత్రం స్క్వాడ్‌లో చోటు దక్కలేదు.

మొదటిసారి టీ20 ప్రపంచకప్ ఆడబోతున్న ఇటలీ పటిష్టమైన స్క్వాడ్‌తో వస్తోంది. భారత్, శ్రీలంక పరిస్థితులకు తగ్గట్టుగా.. కాంబినేషన్లను సరిచూసుకున్న ఇటలీ వెనే మ్యాడ్‌సెన్ నేతృత్వంలో వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. ఆదివారం ప్రకటించిన స్క్వాడ్‌లో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జేజే స్మట్స్(ఏఏ నాఎబీబిబ)కు చోటు దక్కింది. ఇక అన్నదమ్ములు హ్యారీ మనేటి, బెంజమిన్ మనేటిలను తీసుకున్నారు సెలెక్టర్లు.

ఇటలీ స్క్వాడ్ : వెనే మ్యాడ్‌సెన్(కెప్టెన్), మార్కస్ కంపోపియానో(వికెట్ కీపర్), గియాన్ పీరో మీడె, జియాన్ అలీ, అలీ హసన్, క్రిషాన్ జార్జ్, హ్యారీ మనేటి, ఆంథోని మొస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేటి, జస్ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టెవార్ట్, థామస్ డ్రాకా,

ఐసీసీ నిర్వహించే ఒక్క ప్రపంచకప్ అయినా ఆడాలనుకున్న ఇటలీ కల త్వరలోనే సాకారం కానుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ సీలోని ఇటలీ ఫిబ్రవరి 9న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అనంతరం.. ఫిబ్రవరి 12న నేపాల్‌తో, ఫిబ్రవరి 16న ఇంగ్లండ్‌తో, ఫిబ్రవరి 19న వెస్టిండీస్‌తో మ్యాడ్‌సెన్ బృందం ఢీకొననుంది.

# బిజినెస్ Business




## ట్రంప్ టారిఫ్‌ల భారం మోస్తూనే.. యూఎస్‌లో సత్తా చాటిన దక్షిణ కొరియా కార్ల కంపెనీలు

**అమెరికా మార్కెట్లో హ్యుందయ్, కియా ఆల్ టైమ్ రికార్డ్**

**2025లో 11.3 శాతం మార్కెట్ వాటా కైవసం**

**హైబ్రిడ్ కార్ల అమ్మకాలు, స్థానిక ఉత్పత్తితో భారీ వృద్ధి**

**మార్కెట్లో జనరల్ మోటార్స్, టయోటా, ఫోర్డ్ తర్వాత నాలుగో స్థానం**

**టారిఫ్ భారాన్ని వినియోగదారులపై మోపకపోవడం కలిసొచ్చిన వైనం**




**న్యూయార్క్:** అమెరికా ఆటోమొబైల్ మార్కెట్లో దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థలు హ్యుందయ్, దాని అనుబంధ సంస్థ కియా సరికొత్త రికార్డు సృష్టించాయి. ట్రంప్ ప్రభుత్వం టారిఫ్‌లను దూకుడుగా పెంచినప్పటికీ 2025లో ఈ రెండు కంపెనీలు కలిసి 11.3 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుని ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పాయి. గతేడాది అమెరికాలో హ్యుందయ్, కియా కలిపి మొత్తం 18.4 లక్షల వాహనాలను విక్రయించాయి.

మార్కెట్ రీసెర్చ్ సంస్థ వార్డ్స్ ఇంటెలిజెన్స్ డేటా ప్రకారం హ్యుందయ్ 9,84,017 యూనిట్లతో 6.1 శాతం వాటాను, కియా 8,52,155 యూనిట్లతో 5.2 శాతం వాటాను సొంతం చేసుకున్నాయి. దీంతో అమెరికా మార్కెట్లో జనరల్ మోటార్స్ (17.5%), టయోటా (15.5%), ఫోర్డ్ (13.1%) తర్వాత ఈ గ్రూప్ నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తం యూఎస్ మార్కెట్ 2.4 శాతం వృద్ధి చెందగా, హ్యుందయ్, కియా అమ్మకాలు 7.5 శాతం పెరగడం విశేషం.

స్థానికంగా ఉత్పత్తిని పెంచడం, హైబ్రిడ్ వాహనాల అమ్మకాలపై దృష్టి పెట్టడం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. గతేడాది హ్యుందయ్, కియా హైబ్రిడ్ వాహనాల అమ్మకాలు ఏకంగా 48.8 శాతం పెరిగి 3,31,023 యూనిట్లకు చేరాయి. యోన్హాప్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం జార్జియాలో హ్యుందయ్ మూడో ప్లాంట్‌ను పూర్తి చేయడంతో స్థానిక ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. టారిఫ్ భారాన్ని వినియోగదారులపై మోపకుండా కంపెనీయే భరించడం కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడింది. ఈ వ్యూహం కారణంగా దక్షిణ కొరియా నుంచి అమెరికాకు వాహనాల ఎగుమతులు 4.2 శాతం తగ్గాయి.

## మరింత వేగంగా ఫిర్యాదుల పరిష్కారం

**జులై 1 నుంచి అమల్లోకి: ఆర్‌బీఐ**




**న్యూఢిల్లీ:** బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సమస్యలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత సమర్థంగా, వేగంగా మార్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకులతో పాటు, ఇతర నియంత్రిత సంస్థల ఖాతాదారుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా 'రిజర్వ్ బ్యాంక్-సమగ్ర అంబుడ్స్‌మన్ పథకం -2026'ను తీసుకురానుంది. ఇందుకోసం 'రిజర్వ్ బ్యాంక్- అంబుడ్స్‌మన్ స్కీం 2025'కు కొన్ని సవరణలతో ముసాయిదాను శుక్రవారం విడుదల చేసి, ప్రజల అభిప్రాయాలు కోరింది. ఇవి కూడా వచ్చాక, క్రోడీకరించి, నిబంధనలు ఖరారు చేస్తుంది. కొత్త పథకం 2026 జులై 1 నుంచి అమల్లోకి రానుంది. ఫిర్యాదిదారులకు తక్కువ ఖర్చుతో, వేగవంతమైన పరిష్కారాన్ని అందించడమే దీని ప్రధాన లక్ష్యమని ఆర్‌బీఐ పేర్కొంది. విచారణలు క్లుప్తంగా ఉంటాయని, ఇవి సాధారణ సాక్ష్యాధారాల నిబంధనలకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఈ బాధ్యతలను నిర్వహించేందుకు ఆర్‌బీఐ తన అధికారుల నుంచి ఒకరు లేదా అంతకంటే ఎక్కువమందిని ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్, ఆర్‌బీఐ డిప్యూటీ అంబుడ్స్‌మన్‌లుగా నియమిస్తుంది. సాధారణంగా వీరి నియామక కాలపరిమితి ఒకేసారి మూడేళ్ల వరకు ఉంటుంది.

ఫిర్యాదుల స్వీకరణ, పరిశీలన కోసం ఆర్‌బీఐ ఒకటి లేదా పలు చోట్ల సీఆర్‌పీసీ (సెంట్రలైజ్డ్ రిసీప్ట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్)లు ఏర్పాటు చేయనుంది. వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పించే వీలుంటుంది. నూతన విధానంలో వివాదానికి సంబంధించిన మొత్తంపై గరిష్ఠ పరిమితి విధించలేదు. అంబుడ్స్‌మన్ లేదా డిప్యూటీ అంబుడ్స్‌మన్ ఆ వివాదాలపై రాజీ కుదర్చడం లేదా తగిన తీర్పు (అవార్డు) ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరిస్తారు. ఖాతాదారులకు కలిగిన నష్టానికి సంబంధించి, గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు పరిహారం చెల్లించాలని ఆదేశించే అధికారం అంబుడ్స్‌మన్‌కు ఉంటుంది. దీనికి అదనంగా మరో రూ.3 లక్షల వరకు పరిహారం అందించే వీలుందని ఆర్‌బీఐ వెల్లడించింది.

## ఈవీ భవిత.. రాబోయే బడ్జెట్‌లో..

**పీఎల్ఐలో మార్పులు అవసరం**

**పెట్టుబడి పరిమితులు తగ్గిస్తేనే అంకురాలకు ఊరట**

**డెలాయిట్ ఇండియా నివేదిక**



**న్యూఢిల్లీ:** దేశంలో విద్యుత్ వాహన (ఈవీ) రంగం కొన్నేళ్లుగా వృద్ధి చెందుతున్నప్పటికీ, 2030 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ప్రస్తుత విధానాల్లో సమూల మార్పులు అవసరమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ) పథకం నిబంధనలు, జీఎస్టీ రేట్లు, ఫేమ్ సబ్సిడీ కొనసాగింపు వంటి అంశాలపై 2026-27 కేంద్ర బడ్జెట్‌లో స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాల్సిన అవసరం ఉందని డెలాయిట్ ఇండియా విడుదల చేసిన నివేదిక పేర్కొంది. పెట్రోలు, డీజిల్ వాహనాలతో సమానంగా ఈవీలు నిలబడాలంటే, ప్రభుత్వ చేయూత అవసరమని పరిశ్రమ పేర్కొంటోంది. రాయితీలతో పాటు మరికొన్ని విధానపరమైన నిర్ణయాలూ అవసరమని పేర్కొంటోంది.

కేంద్రం వాహన రంగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన పీఎల్ఐ పథకం ఉద్దేశం మంచిదే. అయితే ఈ నిబంధనలు ఈవీ రంగానికి పూర్తిగా మేలు చేయడం లేదని డెలాయిట్ నివేదిక తేల్చింది. ఈ పథకం కింద అర్హత సాధించాలంటే వాహన తయారీ కంపెనీలు (ఓఈఎం) అయిదేళ్లలో కనీసం రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టాలి. ఇది పెద్ద కంపెనీలకు సాధ్యమే. కానీ, కొత్త ఆలోచనలతో వస్తున్న అంకురాలు, మధ్యతరహా పరిశ్రమలకు అంత తేలిక కాదని నివేదిక వివరించింది.

దేశంలో ఈవీ విప్లవానికి నాంది పలికింది.. ప్రధానంగా ద్విచక్ర వాహన రంగంలోని అంకురాలే. కొత్తగా వస్తున్న స్టార్టప్‌లు బ్యాటరీ సాంకేతికతలో, మోటార్ల తయారీలో వినూత్న ప్రయోగాలు చేస్తున్నాయి. కానీ, రూ.2,000 కోట్ల పెట్టుబడి నిబంధన కారణంగా అవి పీఎల్ఐ ప్రయోజనాలకు దూరమవుతున్నాయి. అందుకే ఈ పరిమితిని తగ్గించాలని, లేకపోతే కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది.

పీఎల్ఐ పథకంలో మరో ప్రధాన అంశం.. వాహనంలో ఉపయోగించే విడిభాగాల్లో కనీసం 50% దేశీయంగా తయారై ఉండాలి. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి ఇది సరైనదే అయినా, క్షేత్ర పరిస్థితులు వేరేగా ఉన్నట్లు డెలాయిట్ పేర్కొంది. ఈవీలో అత్యంత కీలకమైన బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రానిక్ చిప్స్ కోసం చైనా, తైవాన్, కొరియా వంటి దేశాలపై మనం ఆధారపడుతున్నాం. దేశీయంగా గిగా ఫ్యాక్టరీలు ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. విడిభాగాలూ దొరకడం లేదు. ఫలితంగా 50% నిబంధన పాటించడం కష్టంగా మారుతోంది. అందుకే చాలా కంపెనీలు పీఎల్ఐకి అనర్హులవుతున్నాయి. దేశీయంగా సరఫరా వ్యవస్థ బలపడేవరకు ఈ నిబంధనను 50% నుంచి తగ్గించాలని డెలాయిట్ సూచించింది. వాహన తయారీదార్ల సంఘం సియామ్ కూడా ఇదే విషయాన్ని సూచించింది.

# పేదవాడి ఆకలి తీర్చిన దానకర్ణుడు ఎన్టీఆర్

**ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య నేత, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని, పేదలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగు?తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రజాజీవితంలో చేసిన సేవలు, రాజకీయాల్లో తీసుకువచ్చిన సంస్కరణలను అభిమానులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజకీయాలను సేవగా మలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్‌ను టీడీపీ ఆధ్వర్యంలో నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సీమ లింగయ్య, సీనియర్ నాయకులు బొడిగె విజయ్ కుమార్ గౌడ్, మిద్దెల యాదగిరి, మాజీ సింగిల్విండో చైర్మన్ అంతటి శ్రీనివాస్ గౌడ్, రత్నం నర్సింహ, జవాజి మత్స్యగిరి, మిద్దెల రామలింగయ్య, అంబాల మారయ్య, బొడిగె యాదయ్య, గోపగోని భాషా, బడే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా రాష్ట్ర కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి విజయం పట్ల హర్షం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహారాష్ట్రలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి తన సత్తా చాటింది దానికి గాను భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహి బూబ్ పేట్ లోని ప్రజయ్ షెల్టర్ కాలనీ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కే రాఘవేంద్రరావు, మనోహర్, కుమారస్వామి, గుండె గణేష్ ముదిరాజ్ ,పట్టాభిరామ్, కిరణ్ రెడ్డి ,రవి గౌడ్, శివారెడ్డి, పి నాగులు, జి మల్లేష్, వెంకట్ రెడ్డి, రెడ్డమ్మ, వినోద్ యాదవ్, రామకృష్ణారెడ్డి , వెంకట్, దత్తు యాదవ్ ప్రధాన కార్యదర్శులు జాజీరావు శీను, కోడెల ప్రసాద్ ,బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల మన్యం, ప్రజయ్ షెల్టర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి శంకరాచారి , ఉపాధ్యక్షురాలు జయమ్మ, ట్రెజరర్ విజయ్ కుమార్ సెక్రెటరీ సుబ్బరాయుడు, టి డేవిడ్, ప్రసన్న, రాము, శ్రీధర్, సోను, భవాని శంకర్, దుర్గేష్ అభిషేక్, శ్రీను, నవీన్ యాదవ్, మరియు మహిళా కార్యకర్తలు వాటి కార్యకర్తలు మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు, రక్త దానశిబిరం ,అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఆదివారం రోజు డా. పద్మశ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని సోనీ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం , అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్ర ఇంచార్జి జెట్టి కుసుమ కుమార్, పీసిసి ప్రధాన కార్యదర్శి , శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్, యంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కమ్మ సంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కలగర శ్రీనివాసరావు, అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, వినోద్ రావు, మాజీ కార్పొరేటర్ యం భానుప్రసాద్, వురిటి వెంకట్ రావు, నల్ల సంజీవరెడ్డి, నడిమిటి కృష్ణ, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొని యన్ టి ఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యన్ టి ఆర్ అభిమానులు పాల్గొని ఉత్సాహంగా 101 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1500 మంది అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీరంగంలో సమాజ నిర్మాణానికి దోహదపడే సినిమాల ద్వారా, రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులు, బి సిల కి రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన తీరు బృహత్కరమైన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, మధు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద రావు, సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# బీసీలను వంచించిన సర్కార్

**పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసగించిన రాష్ట్ర ప్రభుత్వం**

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికలు నిర్వహించమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, నేడు మాట తప్పి బీసీలను మరో మారు మోసం చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మొత్తం 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు గాను బీసీలకు కేవలం 38 స్థానాలే కేటాయించారనీ, 42 శాతం కేటాయిస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం ఇప్పుడు 31శాతం కేటాయించిందన్నారు, ఒకవేళ 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే బీసీలకు 52 మున్సిపల్ చైర్మన్ స్థానాలు దక్కేవన్నారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 2704 కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ఎన్నికలు జరుగుతుంటే ఇందులో బీసీలకు కేవలం 763 మాత్రమే రిజర్వు చేశారని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే 1150 మందికి అవకాశం ఉండేదన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందుకు ఈనెల 19న నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు బంటు సైదులు దోనేటి శేఖర్ సలార్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి..

**జీపు జాతలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి...**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని,జి రాంజీ బిల్లును ఉప సంహరించు కోవాలని,విద్యుత్,విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 18,19 వరకు జరిగే జీపు జాతాను జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో ఆయన జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో రైతు, కార్మిక,వ్యవసాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకు వస్తున్నారని అన్నారు.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు.పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ,ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారని ఆరోపించారు.రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వనీ గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 శాతం మాత్రమే ఖర్చు చేసేది అన్నారు.కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కుని సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఎల్గూరి గోవింద్,ప్రజా నాట్య మనీడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం,సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్,మేకన బోయిన శేఖర్,శశిరేఖ,జయమ్మ,ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, జిఎంపిఎస్ జిల్లా నాయకులు వీరబోయిన రవి,ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి,నాయకులు చిన్న పంగి నరసయ్య,మామిడి సుందరయ్య,షేక్ సైదులు,ఒట్టే ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులు సంఘటితంగా ఉండాలి..

**నూతన సర్పంచులకు సన్మానం.....**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**



గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించు కోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్,ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39 మంది గౌడ గ్రామ సర్పంచులను సన్మానించి మాట్లాడారు.పాలకులు బిసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని,మద్యం దుకాణాల్లో అన్నింటిని గౌడులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.గౌడుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,కాంపాటి రాధాకృష్ణ,దేశగాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణగంటి వెంకటేశ్వర్లు,మెంచ్ కనకమల్లు, పులుసు సాయిబాబు అల్లాడి సత్యనారాయణ,కొండ శ్రీనివాస్,తుమ్మల శ్రీనివాస్, మొక్క రమేష్,లింగాల రవి, సురభి శ్రీధర్,చౌగాని వెంకన్న, సాయిబాబా,సుధగాని నాగేశ్వరావు,పులుసు వెంకటయ్య,రేసు శ్రీనివాస్, కక్కిరేణి నాగయ్య, శనగాని వెంకన్న, బెల్లంకొండ శ్యామ్, చీకూరి అనిల్,జర్నలిస్ట్ లు గునగంటి సురేష్,రాగిరి మల్లేష్, ఉయ్యాల నర్సయ్య,తండు వెంకటేష్,దోసపాటి అజయ్, గుడిపూడి రామకృష్ణ, కాటం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరిక

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో సి.పి.ఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ జనరల్ బాడీ సమావేశం సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గ్రామ నాయకులు గుండగాని వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య సమన్వయకర్తగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాసిస్ట్ మతోన్మాద పరిపాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోకపోగా, కులం పేరుతో మతం పేరుతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ కలహాలను సృష్టిస్తున్నారని ఆరోపించారు.సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, వారి హక్కులను హరించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని హక్కును నాలుగు లేబర్ చట్టాలతో హరించివేసి పన్నెండు గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టిన అతినీచ ఘన చరిత్ర బిజెపికి దక్కింది అన్నారు. దళారి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో బిజెపి ప్రభుత్వం ముందుందని అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆహార కొరత తీర్చేందుకు ఏర్పడిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, చట్టాన్ని సవరిస్తూ,పేరు మారుస్తూ, గ్రామీణ వ్యవసాయ కూలీలను ఉపాధికి దూరం చేస్తున్నారని ఆరోపించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ కార్డు ఇచ్చి, కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 పని దినాలు కల్పిస్తూ, రోజుకు కనీస వేతనం 700 రూపాయలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా పేదలు ఆందోళన చేస్తుంటే, ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేయటం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. నాలుగు లేబర్ కూడా చట్టాలను రద్దుచేసి, ఉపాధి హామీ చట్టం యధా విధంగా కొనసాగించేంతవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తూర్పు గూడెం గ్రామానికి చెందిన 12 కుటుంబాలు మడిపెద్ది లక్ష్మయ్య,, గుండగాని రాములు, గుండగాని శ్రీనివాస్, మనోహర్, గుండగాని హుస్సేన్, గుండ్ల వెంకన్న, గుండగాని మహేష్,మద్దెల బిక్షం,మరిపెద్ది నరసయ్య, కన్నెబోయిన ఐలయ్య, తాళ్లపల్లి చంద్రయ్య, గుండగాని యాకయ్య తదితరులు పార్టీలో చేరినారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కారింగుల వెంకన్న, సీనియర్ పాత్రికేయులు బైరబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు గుండగాని వెంకన్న, చామల రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మద్య మత్తులో డ్రైవింగ్ ప్రమాదం...

**వానహదారులతో పట్టణ సిఐ వెంకటయ్య...**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**




మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,దానివల్ల రోడ్డు ప్రమాదాలకు గురై అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని పట్టణ సిఐ వెంకటయ్య అన్నారు.అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వాహనదారులను ఉద్దేశించి సిఐ మాట్లాడారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని,అది నేరం కిందకు వస్తుందని తెలిపారు. అయినప్పటికీ వాహనాలు నడిపినచో జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు.మద్యం మత్తు వల్ల వాహనాలు నడిపేటప్పుడు ఎదుటి వారికి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ,నిబంధనలు,పోలీసుల సూచనలను తప్పక పాటించాలని చెప్పారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.ఇకనుండి అయిన వాహదారులు మద్యం సేవించి నడపకుండా ఉండేలా మార్పు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర చీఫ్ సెక్రటరీనీ కలిసిన జిల్లా కలెక్టర్....



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పాల్గొనడానికి మేడారం చేరుకునే క్రమంలో ఆదివారం హనుమకొండలోని ఎన్ ఐ టి అతిధి గృహానికి చేరుకున్న రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

# ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి సిపిఐ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడేది కేవలం ఎర్రజెండ మాత్రమే అని అన్నారు. యువత అన్యాయాలను ఎదిరించి ధర్మం వైపు అడుగు వేయాలని అది కేవలం ఎర్రజెండా తో మాత్రమే సాధ్యం అని అన్నారు. భూమి, సూర్యుడు, ఆకాశం ఉన్నంతకాలం ఎర్రజెండా బతికే ఉ ఒటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి స్పోర్ట్స్ క్లబ్ తరపున ఆర్థిక చేయూత



**అక్కన్నపేట అక్షిత ప్రతినిధి**

మల్లంపల్లి గ్రామానికి చెందిన కీ??శే మోలుగూరి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించడం బాధాకరం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపుతూ,ఆర్థిక సహాయంగా 17200/-రూపాయలను మల్లంపల్లి స్పోర్ట్స్ క్లబ్ (ఓూఅ) తరపున వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మల్లంపల్లి స్పోర్స్ క్లబ్ అధ్యక్షులు ఆళ్ల నాగరాజు,ట్రెజరర్ వేముల ధర్మరాజు,వార్డు సభ్యులు జక్కు చిరంజీవి,ప్రధాన కార్యదర్శి పుల్లూరి శ్యామ్,క్లబ్ సభ్యులు వేముల కుమార్,మ్యాక తిరుపతి,ఆళ్ల రమేష్ మరియు జక్కు జితేందర్,వోద్దిరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పాత గాసిప్స్‌ను మళ్ళీ తెరపైకి తెచ్చిన నోరా..



సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోలు, హీరోయిన్లపై డేటింగ్, పెళ్లి వార్తలు రావడం కొత్తేమీ కాదు. కలిసి సినిమాలు చేయకపోయినా, ఒకే వేదికపై కనిపించినా లేదా ఒకే పార్టీలో పాల్గొన్నా వెంటనే రిలేషన్‌షిప్ కథనాలు వినిపిస్తాయి. సరిగ్గా ఇప్పుడు ఇదే పరిస్థితి ఎదుర్కొంటోంది బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ నోరా మధ్య ఏదో ఉందంటూ ఐదేళ్ల క్రితం ఒక రెడిట్ యూజర్ చేసిన పోస్ట్ ఇప్పుడు టిక్ టాక్ లో మళ్ళీ ప్రత్యక్షమై హల్చల్ చేస్తోంది.

అప్పట్లో ఆ రెడిట్ పోస్ట్‌లో.. 'నోరా ఫతేహి వాడుతున్న ఖరీదైన బ్రాండెడ్ బ్యాగులు, లగ్జరీ కార్లు, ఆమె మెయింటైన్ చేస్తున్న హై-క్లాస్ లైఫ్ స్టైల్ వెనుక భూషణ్ కుమార్ హస్తం ఉంది. టీ-సిరీస్ లో ఆమెకు వస్తున్న వరుస ఆఫర్లు కూడా అందుకే..' అంటూ ఘాటైన ఆరోపణలు చేశారు. అయితే, ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న నోరా, తాజాగా ఒక టిక్ టాక్ వీడియో కింద ప్రత్యక్షమై తనదైన శైలిలో రిప్లై ఇచ్చింది. కేవలం "వావ్" అంటూ ఒకే ఒక్క పదం, ఒక నవ్వుతున్న ఎమోజీతో ఆ రూమర్లను లైట్ తీసుకుంది. నోరా ఇచ్చిన ఈ 'సావేజ్' రిప్లై ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశమైంది. "ఖచ్చితంగా ఆమె తన రేంజ్‌లో కౌంటర్ ఇచ్చింది" అని కొందరు ఫ్యాన్స్ అంటుంటే.. "మళ్ళీ ఆ పాత రూమర్లకు ఆమె కామెంట్ చేయడం వల్ల దానికి అనవసరమైన హైప్ వచ్చింది" అని మరి కొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద నోరా ఫతేహి ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది.

# సంక్రాంతి బరిలో చిరంజీవి హవా..

## ఆరు రోజుల్లో బ్రేక్ ఈవెన్..!




ఈ సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి మార్కెట్ స్ట్రెంగ్త్‌పై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా స్పష్టత వచ్చింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకర వరప్రసాద్ గారు' విడుదలైనప్పటి నుంచే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ దూసుకుపోతోంది. భారీ సినిమాల పోటీ మధ్యలోనూ ఈ చిత్రం రోజురోజుకూ కలెక్షన్లను పెంచుకుంటూ వెళ్లడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తాజాగా మేకర్స్ విడుదల చేసిన అధికారిక అప్‌డేట్ ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.261 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. పండగ సెలవులను పూర్తిగా వినియోగించుకున్న ఈ మూవీ, విడుదలైన మొదటి వారంలోనే అసాధారణ రన్‌ను నమోదు చేసింది. చిరంజీవి స్టామినా ఇంకా తగ్గలేదని చెప్పడానికి ఇది గట్టి ఉదాహరణగా నిలుస్తోంది.

'ఓజీ' సాధించిన మరో కీలక మైలురాయి ఏమిటంటే? అన్ని ఏరియాల్లో ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేయడం. సాధారణంగా భారీ బడ్జెట్ చిత్రాలు సేఫ్ జోన్‌లోకి రావడానికి కనీసం పది రోజులు నుంచి రెండు వారాల సమయం పడుతుంది. కానీ ఈ సినిమా మాత్రం రికార్డ్ వేగంతో లాభాల బాట పట్టిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో బయ్యర్లకు ముందుగానే పండగ లాభాలు కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లోనూ 'ఓజీ'కు గట్టి ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో చిరంజీవి గత రికార్డులను దాటేస్తూ, కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. త్వరలోనే అక్కడ 3 మిలియన్ డాలర్ల మార్క్‌ను టచ్ చేసే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు.

# సంక్రాంతి బరిలో 'అనగనగా ఒక రాజు' దూకుడు..




టాలీవుడ్‌లో ఈ తరం యంగ్ హీరోల్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటుడు నవీన్ పోలిశెట్టి. స్టార్ ఇమేజ్ కంటే కథ బలం, వినోదమే తన ఆయుధంగా ముందుకెళ్లే నవీన్? ప్రతి సినిమాతో తన పరిధిని విస్తరించుకుంటూ ప్రేక్షకుల మనసుల్లో స్థిరమైన స్థానం సంపాదించుకుంటున్నారు. 'జాతి రత్నాలు'తో కామెడీ హీరోగా బలమైన ముద్ర వేసిన ఆయన, ఆ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా తనవైపు తిప్పుకున్నారు. ఇప్పుడు సంక్రాంతి కానుకగా వచ్చిన 'అనగనగా ఒక రాజు'తో మరోసారి తన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ఏంటో చూపించారు. జనవరి 14న విడుదలైన 'అనగనగా ఒక రాజు' మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. క్లీన్ కామెడీతో నవ్వులు పూయిస్తూ, చివర్లో భావోద్వేగాలకు చోటిచ్చిన ఈ సినిమా? "ఇదే అసలైన పండగ సినిమా" అనే టాక్‌ను సంపాదించుకుంది.

కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులు సంతృప్తిగా బయటకు రావడం ఈ చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారింది. కొత్త దర్శకుడు మారి కథను ఎక్కడా లాగకుండా, సరైన పేస్‌తో తెరకెక్కించాడని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా రన్ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. విడుదలైన తొలి రోజే రూ.22 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టి గట్టి ఆరంభం చేసింది. ఆ తర్వాత మూడు రోజుల్లోనే రూ.61 కోట్లకు పైగా గ్రాస్ సాధించి సెన్సేషన్ క్రియేట్ చేసింది. రోజుకు సగటున రూ.20 కోట్లకు పైగా వసూళ్లు రాబడుతూ, సంక్రాంతి సెలవుల్లో స్ట్రాంగ్‌గా నిలిచింది. ఈ జోరు చూస్తే సెలవులు ముగిసేలోపు రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అవడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లోనూ 'అనగనగా ఒక రాజు'కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో భారీ ఆక్యుపెన్సీతో షోలు నడుస్తుండగా, మొదటి వారాంతం ముగిసేలోపు 1 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటింది. దీంతో 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి', 'అనగనగా ఒక రాజు'తో వరుసగా మూడు సినిమాలు 1 మిలియన్ డాలర్ క్లబ్‌లోకి తీసుకెళ్లిన యంగ్ హీరోగా నవీన్ అరుదైన రికార్డు సృష్టించారు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి గ్లామర్‌తో పాటు నటనలోనూ ఆకట్టుకుంది. నవీన్‌తో ఆమె కెమిస్ట్రీ కథకు అదనపు ఆకర్షణగా నిలిచింది. మిక్కీ జె మేయర్ సంగీతం సినిమాకు ప్రాణంగా మారగా, పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులను కథలో ముంచేశాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందిన ఈ చిత్రం నిర్మాణ విలువల పరంగానూ మంచి మార్కులు కొట్టేసింది.

# పుష్ప రాజ్ హవా తగ్గేదే లేదు..

## మూడో భాగంతో మరింత రచ్చ చేసేందుకు సిద్ధం

భారతీయ సినీ పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత ప్రభావవంతమైన స్టార్లలో అల్లు అర్జున్ ముందు వరుసలో నిలిచారు. 'పుష్ప' సిరీస్‌తో ఆయన సంపాదించిన గుర్తింపు కేవలం ఒక సినిమా విజయంగా కాకుండా, ఒక ఫెనామెనాన్‌గా మారింది. ముఖ్యంగా 'పుష్ప 2: ది రూల్' దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తుడిచిపెట్టేసి, రూ.1800 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లతో తెలుగు సినీ చరిత్రలోనే టాప్ విజయాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విజయంతో బన్నీ క్రేజ్ నార్త్ నుంచి సౌత్ వరకూ మరింత విస్తరించింది. ఇంతటి సక్సెస్ తర్వాత పుష్ప కథ ఇక్కడితో ముగుస్తుందనే అభిప్రాయం మొదట వినిపించినా, దర్శకుడు సుకుమార్ మాత్రం అభిమానులను మరోసారి షాక్ ఇచ్చారు.

'పుష్ప 2' క్లైమాక్స్‌లోనే మూడో భాగానికి స్పష్టమైన సంకేతం ఇస్తూ 'పుష్ప 3: ది ర్యాంపేజ్' అనే టైటిల్‌ను రివీల్ చేయడం సినిమాపై ఉన్న ఆసక్తిని మరింత పెంచింది. థియేటర్లలో ఆ సీన్ పడిన క్షణం నుంచి సోషల్ మీడియాలో ఊహాగానాలు జోరందుకున్నాయి. తాజాగా వైరల్ అవుతున్న కథనాల ప్రకారం, మూడో భాగంలో పుష్ప రాజ్ పాత్ర మరింత క్రూరంగా, వ్యూహాత్మకంగా మారనుందట. ప్రాణాపాయం నుంచి బయటపడ్డ తర్వాత తన ఎర్రచందనం సామ్రాజ్యాన్ని సంపూర్ణంగా నియంత్రించుకోవడమే కాకుండా, తనను మోసం చేసిన వారిపై కూడా పుష్ప ప్రతీకారం తీర్చుకుంటాడనే టాక్ వినిపిస్తోంది. ఈ భాగంలో పుష్పకు ఎదురయ్యే శత్రువులు కేవలం బయటవాళ్లే కాకుండా, లోపలే ఉన్న ద్రోహులేననే అంశం కథకు ప్రధాన బలం కావచ్చని సమాచారం.

ఇప్పటికే ఈ స్క్రిప్ట్ పనులు గోప్యంగా జరుగుతున్నాయని, హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో సుకుమార్ టీమ్ కథను మరింత బలంగా మలుస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ




ఒక్క లీక్‌తోనే పుష్ప 3పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇదిలా ఉండగా 'పుష్ప 2' జపాన్‌లో 'పుష్ప కున్రిన్' పేరుతో విడుదలై అక్కడ కూడా మంచి స్పందన తెచ్చుకుంటోంది. విదేశీ మార్కెట్ల నుంచి వస్తున్న ఆదరణ ఈ ఫ్రాంచైజ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చేస్తోంది. ఇదే ఊపులో పుష్ప 3 షూటింగ్ 2027 వేసవిలో ప్రారంభమయ్యే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పుష్ప 3 సెట్స్‌పైకి వెళ్లేలోపు అల్లు అర్జున్ మరికొన్ని భారీ ప్రాజెక్టులను పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీతో తన 22వ సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి హాలీవుడ్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు పనిచేస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాదు, లోకేష్ కనగరాజ్‌తో కూడా ఓ భారీ ప్రాజెక్ట్ లైనప్‌లో ఉంది.

# 'పెద్ది' కోసం రామ్ చరణ్ బీస్ట్ మోడ్..

## సోషల్ మీడియాను ఊపేస్తున్న మెగా మేకోవర్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన రాబోయే భారీ పాన్-ఇండియా చిత్రం 'పెద్ది' కోసం పూర్తి 'బీస్ట్ మోడ్'లోకి మారిపోయారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా కోసం చరణ్ చేస్తున్న మేకోవర్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తాజాగా చరణ్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఒక పవర్‌ఫుల్ ఫోటోను షేర్ చేస్తూ, తదుపరి సవాలుకు సిద్ధంగా ఉన్నాను నిశ్శబ్దంగా తన పనిని కానిస్తున్నాను అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈ ఫోటోలో చరణ్ భారీగా కండలు పెంచి, రగ్గడ్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ తన శరీరకృతిని పూర్తిగా మార్చేసి గ్రామీణ క్రీడాకారుడి పాత్రకు తగ్గట్టుగా 'నెవర్ బిఫోర్' అవతార్‌లోకి మారారు. త్వరలోనే ప్రారంభం కానున్న ఒక భారీ షెడ్యూల్ కోసం చరణ్ ప్రత్యేకంగా సిద్ధమవుతున్నట్లు ఈ ఫొటో చూస్తే అర్థమవుతుంది. ఇందులో కీలక సన్నివేశాలతో పాటు ఒక ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించనున్నారు. 'పెద్ది' సినిమాను 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈ విషయంలో వస్తున్న వాయిదా రూమర్లను చిత్ర యూనిట్ పదేపదే కొట్టిపారేస్తోంది.




# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శర్వానంద్, సాక్షి వైద్య

తిరుమల పుణ్యక్షేత్రంలో టాలీవుడ్ సినీ నటులు శర్వానంద్, సాక్షి వైద్య సందడి చేశారు. ఆదివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో వీరిద్దరూ శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి చేరుకున్న సినీ బృందానికి తితిదే అధికారులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం పలుకగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.



ఇటీవల వీరిద్దరి కలయికలో విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించి, విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి తాము తిరుమలకు వచ్చినట్లు శర్వానంద్ మీడియాకు వెల్లడించారు. తమ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతూ, శ్రీవారి ఆశీస్సులతో మరిన్ని మంచి చిత్రాలు చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## పట్టణ తెలుగుదేశం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి..

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వినుకొండ రమేష్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి జెండా అవతనం చేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం అనంతరం కాకర్లపల్లి,తాళ్ళమడ, మర్లపాడు గ్రామాల్లో నందమూరి తారక రామారావుకినివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నెని రాంప్రసాద్, పోట్రూ.రామారావు, సరస్వతి,పలగాని.రమ్య,తిమ్మిడి.రాంబాబు ,మల్లూరు.మోహన్, రాచర్ల చంద్రశేఖర్, మోహన్ రావు, కొంగల.చెన్నకేశవ,ఉండవల్లి. శ్రీకాంత్, ద్రోణవల్లి.రఘు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరాలి...

**బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు.....**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగుర వేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు పార్టీ కార్యకర్తలకు హిత బోధించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సూర్యాపేట పట్టణ బిజెపి సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ తో కలసి నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు అభ్యర్థుల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీని వేశామని చెప్పారు. ఈ ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులు తమ పేర్లను కమిటికి ఇవ్వాలని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులలో వార్డు కమిటీలు వేయాలని,పార్టీ కార్యాలయాలు ప్రారంభం చేసి,ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు. ఈ ఎన్నికల కోసం జిల్లా స్థాయి నాయకులను మాత్రమే వార్డుల ఇంచార్జిలుగా నియమిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, కేంద్ర నిధులతో గ్రామాలలో రోడ్లు చేస్తుందని చెప్పారు. పట్టణంలో అమృత్ పథకం ద్వారా పార్కులను అభివృద్ధి చేస్తున్నారని,అండర్ గ్రౌండ్ నిర్మాణానికి,జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని అన్నారు. సూర్యాపేటకు రైల్వే లైన్ పై కేంద్రం సర్వే చేసిందని,త్వరలోనే రైల్వే లైన్ పనులు కూడా జరుగుతాయని చెప్పారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులపై వార్డులలో విస్తృతంగా ప్రచారం చేయాలని,సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు బిజెపిని గెలిపించడానికి సిద్దంగా న్నారని,బిజెపి నాయకులంతా కలిసి పనిచేసి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని,బిఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి కిషన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ,సలిగంటి వీరేంద్ర,రంగరాజు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలాల వ్యవస్థ తెచ్చిన అపర భగీరథుడు ఎన్టీఆర్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగు ప్రజలకు సుపరిపాలన అందించడానికి నాడు వున్న తాలూకాలు వ్యవస్థను రద్దు చేసి మండలాల వ్యవస్థ నిర్మాణం చేసిన అపరభగీరథుడు నందమూరి తారక రామారావు అని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల సీనియర్ నేతలు వెల్ది జగన్ మోహన్ రావు,గొర్ల సంజీవరెడ్డి,బొంతు భాస్కరరావు లు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని లింగపాలెం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో ఇరువురు నేతలు మాట్లాడారు. ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. ఈ కార్యక్రమంలో: గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్రా రమేష్, మోరంపూడి రవి,మోరంపూడి సుబ్బారావు,గన్నేని సురేష్, ఎస్కే బోలా,అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపేందర్‌ను తెల్లవారు జామున అరెస్ట్ చేసిన పోలీసులు



**ఖమ్మం, అక్షిత న్యూస్:**

ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఖమ్మంలో పర్యటన చేయనున్న విషయం పాఠకులకు విదితమే. దానిలో భాగంగా ఖమ్మంలో సీఐటీయూ అనుబంధ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు12 వేల రూపాయలు హామీ అమలు చేయాలని,బ్యాంక్ కు చలానాలు లింక్ చేయడం సరికాదని ఆందోళన చేయనున్నారని సమాచారం తెలుసుకున్న ఖమ్మం మూడో పట్టణ పోలీసులు ఆ సంఘం రాష్ట్ర నేత జిల్లా ఉపేందర్ ను తెల్లవారు జామున ఖమ్మంలో ఉపేందర్ ఇంటికి వెళ్ళి అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉపేందర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ఆటో కార్మికులపై ప్రేమ ఉంటే ఖమ్మం నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నందమూరి వర్ధంతి

**పాల్గొన్న ఎన్టీఆర్ అభిమానులు**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలనీలోని రామన్నపాలెం గ్రామంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అమరజీవి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి కార్యక్రమం గ్రామ ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చకాయల మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాలను ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తి,మహిళలకు సమాజంలో సముచిత స్థానం కల్పించిన మహా మనిషి,ప్రజలకు సుపరిపాలన అందించడానికి తాలూకాలు రద్దు చేసి మండలాల నిర్మాణం చేసిన అపర భగీరథుడు ఎన్టీఆర్ అని నేటితరం తెలుసుకోవలసిన యదార్థం అని అన్నారు. ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జోహార్ ఎన్టీఆర్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. విశేషమేమిటంటే రాజకీయాలకతీతంగా ఈ వర్ధంతి సభలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ నాగులమీరా, వెలగపూడి శ్రీనివాసరావు, పమ్మి వెంకటాచారి,బిసి నేత నూనె హరిబాబుయాదవ్, నూనె శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు,పదిలం సాయిబాబు,పులగం ప్రభాకర్ రెడ్డి,బెల్లం కోటయ్య, ధర్మరాజుల కృష్ణయ్య,షేక్ హుస్సేన్,నక్క సత్యం, పల్లెబోయిన చిన్న వెంకటి, నక్క రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాలకు కేంద్ర బిందువు హుస్నాబాద్

**హుస్నాబాద్ అభివృద్ధి బాధ్యత నాదే**

**అప్పటి నాయకులు బలవంతంగా సిద్ధిపేటలో హుస్నాబాద్ ని కలిపారు**

**ప్రజల ఆకాంక్ష మేరకు మళ్ళీ కరీంనగర్ లో కలిపేందుకు కృషి చేస్తా**

**మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**



హుస్నాబాద్ కి సంబంధించి తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో నన్ను శాసన సభ్యుడిగా ఎన్నుకున్న తరువాత 5 సంవత్సరాల్లో జరగాల్సిన అభివృద్ధి నాదే బాధ్యత. జరగకున్న నాదే బాధ్యత అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు ఆదివారం హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూరెండు సంవత్సరాలుగా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని,విద్య ,వైద్యం,రోడ్లు భవనాలు టూరిజం ఇరిగేషన్ ,పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి కల్పన పై ముందుకు పోతున్నామని,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు అందిస్తున్నాం. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హుస్నాబాద్ నాలుగు జిల్లాలకు కేంద్ర బిందువు కాబట్టి అన్ని విధాల సౌకర్యాలు హుస్నాబాద్ లో లభించే విధంగా కృషి చేసేందుకు నా వంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు అప్పటి నాయకులు బలవంతంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని సిద్దిపేటలో కలిపి ప్రజల ఆకాంక్షల మీద దెబ్బతీశారని హుస్నాబాద్ ప్రాంతం అనేక ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు చేసిన సంగతి నాకు తెలుసని ఆయన అన్నారు ఇప్పటికైనా హుస్నాబాద్ ప్రాంతాన్ని ప్రజల ఆకాంక్ష మేరకు కరీంనగర్ జిల్లా లో కలిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన గుర్తు చేశారు. కరీంనగర్ సిద్దిపేట హనుమకొండ జనగాం మధ్యలో ఉన్న హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం,హుస్నాబాద్ పట్టణంలో నీటి పన్ను సమస్య తొలగిస్తామని హామీ ఇచ్చారు

హుస్నాబాద్ కి అవసరమైన రింగ్ రోడ్డు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయాం. అటు కరీంనగర్ హనుమకొండ జనగామ సిద్దిపేట వచ్చే వారు రింగ్ రోడ్డుకి లింక్ అయ్యేలా చేస్తాం అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల విషయానికొస్తే కౌన్సిలర్ అభ్యర్థులు అయిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు చైర్మన్ అవుతారని,స్థానిక నాయకుల పై సర్వే జరుగుతుంది.. రాష్ట్ర సర్వే జరుగుతుంది. గెలుపు ఆధారంగా సర్వే ఆధారంగానే టికెట్ లు వస్తాయి పోటీ చేసే వారు అందరూ వార్డుల్లో తిరగాలి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అభ్యర్థి గెలుపు. చైర్మన్ ,అభ్యర్థుల ఎంపిక పార్టీ కనుసన్నల్లోనే జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

## వాసవి క్లబ్‌లు సామాజిక సేవలో ముందుంటాయి...

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

వాసవి క్లబ్ లు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందునీటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్,ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి సునితలు అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఎ రీజియన్ 6 లో వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారి సహకారంతో ఆర్ఇసి బుద్ధ శ్రీనివాస్ గుప్తా కుమారుడు బుద్ధ మహాదేవ గుప్తా పుట్టినరోజు,మౌని అమావాస్య సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఆదివారం కొత్త బస్టాండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి క్లబ్ ల ద్వారా మహిళకు కుట్టు మిషన్ ల పంపిణీ,విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ , క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ,ఐఇసి ఆఫీసర్లు సింగరికొండ రవీందర్,గుండా శ్రీదేవి,ఐపిసిలు డిస్టిక్ ఇన్చార్జి



(గో–సేవ) కలకోట లక్ష్మయ్య , రీజన్ ఆర్సి జూలకంటి నాగరాజు,రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత,వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రవణ్ కుమార్,సెక్రటరీ చల్లా నాగరాజు, వాసవి సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు.!

**సామాన్యుడికి గౌరవం తీసుకొచ్చిన మహానేత**

**బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బేతుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ రంగం ద్వారా సామాన్యుడికి గౌరవం తీసుకొచ్చిన అరుదైన వ్యక్తిత్వం ఎన్టీఆర్‌దని పేర్కొన్నారు. తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పిన మహానటుడిగా ఆయన స్థానం చిరస్థాయిగా నిలిచిందన్నారు. పురాణ పాత్రల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రజల మనసుల్లో బలంగా నాటిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజాసేవనే లక్ష్యంగా పాలన సాగించిన ఎన్టీఆర్ పేదల సంక్షేమానికి అనేక సంస్కరణలు అమలు చేశారని గుర్తు చేశారు. రూపాయి కిలో బియ్యం పథకం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలిచారని, మహిళలకు గౌరవం, గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం ఆయన పాలనలో ప్రధాన లక్ష్యాలుగా కొనసాగాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు, టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు అభిమానులు,



కొత్తూరు కోటేశ్వరరావు, దేవరపల్లి ప్రవీణ్, దొడ్డ కిషోర్, ధరావత్ నాగరాజు, కొంగర రమేష్, సిద్ధినబోయిన సత్యనారాయణ, మట్ట శివ, అల్లిక సాంబశివరావు, వెంపాటి సతీష్

మాతూరి జనార్దన్, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన ప్రజాసేవ మార్గాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లన్న కోనేరును మరిచారా కావాలనే వదిలేశారా

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ ఆలయాలలో పేరున్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభించారు. భక్తుల సౌకర్యం కోసం ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తగినంత బడ్జెట్ కేటాయిస్తుంది. కొమురవెల్లికి భక్తుల తాకిడి రోజురోజుకు ఎక్కువ అవుతూ మల్లన్న ఆదాయం కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తున్న ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అందులో ముఖ్యంగా భక్తులు స్నానాలు చేసే కోనేరును శుభ్రపరచకుండా వదిలేయడంతో నాచు,కవర్లు పేరుకపోయి భక్తులకు స్నానాలు చేసేందుకు వీలు లేకుండా చేశారు. కొందరు భక్తులు బయట స్నానాలు చేస్తే కొందరు తప్పని పరిస్థితుల్లో కొనేరులోనే స్నానాలు చేశారు. మొదటి ఆదివారం రోజు దాదాపు 2 లక్షల మంది భక్తులు వచ్చారని అంచనా ఇలాంటి పరిస్థితులు భక్తులు ఎక్కడ స్నానాలు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇప్పటికైనా ఆలయ అధికారులు,భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన అవసరం ఉంది.



## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్‌కి సన్మానం



**అక్షిత న్యూస్ మునగాల**

తాద్వాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య, మరియు పాలక వర్గ సభ్యులు జిల్లేపల్లి సుమన్జిల్లేపల్లి ఉషాలకు జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ జిల్లేపల్లి శోభన్ బాబు ,కోట నాగరాజుమాతంగి సైదులుఅంబేద్కర్ చిత్రపటాని బహుకరించారు. అనంతరం శాలువా కప్పి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు,కొండమీది సురేష్ మాతంగి ఆంజనేయులు,జిల్లేపల్లి వెంకటేష్,సోమపంగు గోపిజిల్లేపల్లి గురు స్వామిజిల్లేపల్లి గోపిమొలుగూరి సైదులు పలువురు పాల్గొన్నారు

## సింగరాయ లక్ష్మీనరసింహస్వామి జాతరలో అపశృతి

**నీటిలో పడి బాలుడి మృతి**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:**



హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోగల కోహెడ మండలంలో జరిగే సింగరాయ లక్ష్మీనరసింహస్వామి జాతరలో అపశృతి చోటుచేసుకుంది ప్రతి సంవత్సరం ఒక్కరోజు జరిగే ఈ జాతరకు భారీ ఎత్తున ప్రజలు వస్తారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన బొందలి శివ సాయి (15) సింగరాయ జాతరలో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో నీటిలో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు మార్గమధ్యంలోనే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు కళ్ళ ముందటే కుమారుడు ప్రాణాలు కోల్పోవడంతో తల్లి సోనీ తండ్రి నర్సింగ్ కన్నీరు మున్నీరుగా విలపించడం అందరిని బాధించింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు, సినీ రంగంలో శిఖరస్థాయికి ఎదిగి రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా విశిష్ట గుర్తింపు పొందిన స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని సత్తుపల్లి పట్టణం మెయిన్ రోడ్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ప్రజాసేవా తపనను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.




# రెండున్నరేళ్లు గడిచినా ప్రగతి లేదు

**గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి**

**ఈ ప్రభుత్వంలో రెండున్నర సంవత్సరాలు అయినా గ్రామాలలో అభివృద్ధి లేదు**




**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి :**

దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లకు, సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా బిఆర్ఎస్, మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఎన్నో వ్యాయా ప్రయాసాలకు మీ స్వయంకృషితో బలంతో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కష్టపడి మీరు ఎన్నికల్లో కొట్లాడిన్రు కొంతమంది గెలిచింద్రు కొంతమంది ఓడిపోయారు సరే రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం అన్నారు. గెలిచినప్పుడు పొంగిపోయేది లేదు ఓడిపోతే కృంగిపోయేది లేదు గెలిస్తే ప్రజలకు ఒక రకమైన సేవ ఉంటుంది ఓడితే ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున అధికార




పక్షాన్ని నిలదీయడం ఉంటుంది. ఎక్కడైనా కూడా ప్రజల పక్షాన మాట్లాడేది ఏ రాజకీయ నాయకుడైన ఏ రాజకీయ కార్యకర్త అయిన ముఖ్యమైన ఉద్దేశం,కాంగ్రెస్ పార్టీకి టిఆర్ఎస్ పార్టీకి కంపారిజన్ చేయవద్దన్నారు. మనము పేగులు కట్టుకొని నోరు కట్టుకొని కష్టపడి ప్రజల కోసం, రైతుల కోసం, విద్యార్థుల కోసం, కొట్లాడి తెచ్చుకున్న పార్టీ మనది. 24 గంటల కరెంటు ఇచ్చి,ప్రతి గ్రామ పంచాయతీకి రోడ్లు వేయడం జరిగింది ఎక్కడ కూడా బద్నాం కాలేదు.రెండున్నర సంవత్సరాలైనా అభివృద్ధి లేదు. మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఎక్కడ కూడా డెవలప్మెంట్ అనేది జరగలేదు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చి గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, పల్లె ప్రకృతి వనాలు ద్వారా ఎంతో అభివృద్ధి జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు పోయడానికి డీజిల్ కూడా లేదు.చెట్లకు నీళ్లు పోసే వారే లేరు.ఒకసారి మోసపోతే మోసం చేసిన వాడిది తప్పు కానీ రెండవసారి మోసపోతే మోసపోయిన వాడిదే తప్పు అన్నారు.ఎప్పుడు ఎన్నికలు పెట్టిన ఎంపీటీసీ జెడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ నుంచి బీఫామ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.పార్టీ గుర్తు ఉంటుంది.కచ్చితంగా ఎంపిటిసి జెడ్పిటిసి లను గెలిపించుకునే బాధ్యత మీపై ఉందని, దామరగిద్ద మండల ఎంపీపీ సీటును కైవసం చేసుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బక్క నరసప్ప,బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్,నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ లు శ్రీనివాస్,గోవిందు,ఉపసర్పంచ్ కిష్టప్ప,వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ నారాయణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్'

**నాల్గవ రోజు ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం**

**రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రాణాలు సురక్షితం**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**






**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా, నేడు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం నాల్గవ రోజు సందర్భంగా ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం (బ్లాక్ స్పాట్స్) గా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాలోని గుర్తించబడిన ప్రమాదకర రహదారి ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు, ప్రయాణికులు, స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు, జాగ్రత్తలు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని ప్రజలకు వివరించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేశారు.

బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు మలుపులు, గుంతలు, సిగ్నల్ లేని ప్రాంతాలపై సంబంధిత శాఖలకు సూచనలు పంపడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగింట గుండెచప్పుడు ఎన్టీఆర్

**కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి**

**సేవా కార్యక్రమాలు**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆదివారం మిర్యాలగూడ కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

మిర్యాలగూడ సాగర్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పమాలఅలంకరణ చేసి అంజలి ఘటించారు. ఎన్టీఆర్ చిరస్మరణీయుడని బడుగు బలహీన వర్గాలతో మమేకమై తెలుగువారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ రోగులకు బ్రెడ్ , పండ్లు, ఆశాజ్యోతి మానసిక వికలాంగుల స్కూల్లో బ్రెడ్ పండ్లు అందించారు.

జ్యోతి హాస్పిటల్స్ లో ఎన్టీఆర్ ఆశయాల మేరకు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమాలలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడి.రవికుమార్, బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ డాక్టర్ ముఖ్వా హర్ష, కమ్మవారి సంఘం నాయకులు పరిమి రామావతారం, వింజం శ్రీధర్, కూనల గోపాలకృష్ణ, జంపాల సురేష్, తుమ్మల ఫణికుమార్, గుర్రం వెంకటరత్నం, అబ్బూరి వరప్రసాద్, పూనాటి లక్ష్మీనారాయణ, రావులపల్లి శంకర్, అనపర్తి గంగాధర్, చిన్నం రమేష్, పచ్చ కిరణ్, పచ్చ రమేష్ , సాదినేని శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, ఉన్నం బిక్షమయ్య, పోట్ల వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

## పుర పోరులో సేవకులను గెలిపించాలి

**పార్టీల మోసాలను ప్రజలు గుర్తించాలి**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే అందుబాటులో ఉండే ప్రజా సేవకులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కారం బాధ్యతగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే ఓటర్లను ప్రలోభాలను పెట్టి డబ్బు, మద్యంతో మభ్యపెట్టి ప్రజలను మరిచిపోతారని అలాంటి వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు చాలా విలువైందని, అన్ని రకాలుగా పరిశీలించి సరైన అభ్యర్థిగా ఓటు వేస్తే వార్డుల్లో మంచి పాలన నడుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మోసం చేసేందుకు కొన్ని పార్టీలు ఇందిరమ్మ ఇండ్ల పేరిట దరఖాస్తులను పంపిణి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా కేవలం మిర్యాలగూడలో దరఖాస్తులను స్వీకరించి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా పంపిణి చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు విడుదల చేసిన ఓటరు జాబితా, రిజర్వేషన్ శాస్త్రీయ పద్దతిలో లేదని చెప్పారు. సమగ్రంగా విచారణ జరిపి ఓటరు జాబితాను సవరించి పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ ఎన్నికల్లో కలిసొచ్చే వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయ భావాలు కలిగిన వారికి మద్దతు ఇస్తామన్నారు. బలం ఉన్న అన్ని చోట సీపీఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంచంద్రు, సాంబానాయక్, సత్యనారాయణరావు, శ్రీను, వాడపల్లి రమేష్ పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకు త్రాగు నీరు అందించిన గ్రామ సర్పంచ్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో 5,6,8వ వార్డుల్లో ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి ఉండడంతో సర్పంచ్ కొమ్ము రవి, పాలక వర్గం తో చర్చించి వార్డు సభ్యులు జూపల్లి కార్తిక్ రెడ్డి, ఎండి. హైమద్ లకు బాధ్యత అప్పగించడంతో తక్షణమే మరమ్మతులు చేపట్టి వాగు నీటిని అందించడమే లక్ష్యంగా, ఆదివారం గ్రామ సర్పంచి మరియు పాలకవర్గం కలిసి గ్రామ దేవత పోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి నల్లాల ద్వారా నీటిని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు తాటికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, నూనె శేఖర్, అందె లక్ష్మి,సూర అనిత సంపత్, సుంచు హేమ, ఘనపురం బాలనర్సమ్మ ,స్వర్గం రాజేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సింగ రావు, గ్రామస్తులు అందె అశోక్, వడ్డే జనార్దన్,కన్నెమైన శ్రీనివాస్, మడిమడకల లక్ష్మరెడ్డి, సత్తయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐశత వసంత సభకు తరలిన సిపిఐ శ్రేణులు కార్మికులు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



ఖమ్మంలో సిపిఐ శతవసంత ముగింపు సభకు కల్లూరు సిపిఐ శ్రేణులు కార్మిక సంఘాలు వారు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేణు రాంబాబు ,సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలకు వెన్నంటి ఉన్న ఉంటున్నది ఎర్రజెండా పార్టీ వారని అన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ జొన్నలగడ్డ కుమారి, అనూష మధ్యాహ్న భోజన మధ్యాహ్న భోజనం సంఘ నాయకులు వెంకటలక్ష్మి పాఠశాల స్వీపర్ల సంఘ నాయకులు మలేఖ ,రేణుక, కమలమ్మ ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు మున్సిపాలిటీ సంఘ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాపక్షం న్యూస్ కల్లూరు.

## నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**





**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

రేపటి నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల వేదిక, స్టాల్స్, మరుగుదొడ్లు, సెల్ఫీ పాయింట్స్, పార్కింగ్, చిన్నపిల్లల ఆట విడుపు ప్రదేశం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అధికారులకు ముఖ్యమైన సూచనలు చేశారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి హాజరయ్యే సందర్శకులకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపడినన్ని కుర్చీలు, సరైన మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వివరించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.

ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డిఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్ ప్రమాదం

**పట్టణ సిఐ వెంకటయ్య**




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,దానివల్ల రోడ్డు ప్రమాదాలకు గురై అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని పట్టణ సిఐ వెంకటయ్య అన్నారు.అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వాహనదారులను ఉద్దేశించి సిఐ మాట్లాడారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, అది నేరం కిందకు వస్తుందని తెలిపారు. అయినప్పటికీ వాహనాలు నడిపినచో జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. మద్యం మత్తు వల్ల వాహనాలు నడిపేటప్పుడు ఎదుటి వారికి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ, నిబంధనలు, పోలీసుల సూచనలను తప్పక పాటించాలని చెప్పారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఇకనుండి అయిన వాహదారులు మద్యం సేవించి నడపకుండా ఉండేలా మార్పు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY


## ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**జీపు జాతలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి**



**సూర్యాపేట అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని,జి రాంజీ బిల్లును ఉప సంహరించు కోవాలని,విద్యుత్,విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 18,19 వరకు జరిగే జీపు జాతాను జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో రైతు, కార్మిక,వ్యవసాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకు వస్తున్నారని అన్నారు.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు.పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ,ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారని ఆరోపించారు.రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వనీ గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 శాతం మాత్రమే ఖర్చు చేసేది అన్నారు.కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కుని సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఎల్గూరి గోవింద్,ప్రజా నాట్య మనీడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం,సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్,మేకన బోయిన శేఖర్, శశిరేఖ,జయమ్మ,ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, జిఎంపిఎస్ జిల్లా నాయకులు వీరబోయిన రవి,ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి,నాయకులు చిన్న పంగి నరసయ్య,మామిడి సుందరయ్య,షేక్ సైదులు,ఒట్టే ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

**డిసిసి అధ్యక్షులు వజ్రెష్ యాదవ్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తాయని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అలియాబాద్ చౌరస్తాలో మేడ్చల్ నియోజకవర్గంలోని ఎల్లంపేట్ , అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం అలియాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు తునికి రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చినట్టుగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయనిధి, గృహజ్యోతిపథకం, కళ్యాణ లక్ష్మి, షాధిముబారాక్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లాంటి సంక్షేమ పథకాలే కాకుండా మున్సిపాలిటీలలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత మన ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంకో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, ఈ సమావేశానికి టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోన మహేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు విఘ్నేశ్వర రెడ్డి, మూడు చింతపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ల సభకు భారీగా వెళ్ళిన సిపిఐ శ్రేణులు

**వేలాది మందిని తరలించిన సిపిఐ నాయకులు...**

**సభ జయ ప్రదం చేసిన సిపిఐ నాయకులు సభ్యులు సానుభూతిపరులకు అభినందనలు.**

**జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల ఉత్సవ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి మూడువేల మందిని తరలించడం జరిగిందని ఇట్టి సభకు హాజరైన కమ్యూనిస్టు పార్టీ నాయకులు సభ్యులు సానుభూతిపరులు ప్రజా సంఘాల నాయకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. సత్తుపల్లి వేంసూరు పెనుబల్లి కల్లూరు తల్లాడ మండలాల నుండి సుమారు 20 బస్సులు ఆటోలు టాటా మ్యాజిక్ ల ద్వారా ప్రజలను తరలించినట్టు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ సభకు నియోజవర్గ నాయకులు అందరూ శ్రమించి ఈ బహిరంగ సభను జయప్రదం చేశారని సత్తుపల్లి మండల కార్యదర్శి యోబు. పట్టణ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ పట్టణ కార్యదర్శి నిమ్మటూరిరామకృష్ణ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ బి వేంసూర్ మండల కార్యదర్శి రామలక్ష్మి సింగ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సముద్రాల సుధాకర్ భీమయ్య నరసింహారావు నరసింహారావు చారి వెంకటేశ్వర్లు పెనుబల్లి మండల కార్యదర్శి సుధాకర్ కల్లూరు సిపిఐ నాయకులు వేమ రాంబాబు మండల కార్యదర్శి దయాకర్ తల్లాడ నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రావణ్ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ రైతు సంఘం నాయకులు నల్లమోతు నరసింహారావు వెంకటేశ్వర్లు, సత్తుపల్లి మధ్యాహ్న భోజన వర్కర్స్ సీనియర్ నాయకులు వేంసూరు మధ్యాహ్న భోజన వర్కర్స్ సీనియర్ నాయకులు సత్తుపల్లి వ్యాపారులు ఆటో యూనియన్ నాయకులు కేశవరావు సత్తుపల్లి మండల నాయకులు తాటి వీరభద్రం దండు జగన్ టౌన్ కమిటీ నాయకులు పోలేటి వెంకటేశ్వర్లు రామారావు అనేక మంది నాయకులు కార్యకర్తలు బహిరంగ సభ జయప్రదానికి కృషి చేశారని వారితోపాటు బహిరంగ సభకు సహకరించిన బస్సులు స్పాన్సర్ చేసిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బహిరంగ సభతో రానున్న కాలంలో ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి దేశంలో కమ్యూనిస్టు శ్రేణులకు ఒక ఉత్సాహాన్ని ఊపుని ఇచ్చినటువంటి ఈ కార్యక్రమం రానున్న కాలంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజా కంటక విధానాలపై మతవాద మతోన్మాద విధానాలపై పోరాటాలకి ఈ బహిరంగ సభ దోహదపడుతుందని రానున్న కాలంలో మరింత పటిష్టమైన పోరాటం నిర్వహించడానికి ఈ బహిరంగ సభ ఉపయోగపడుతుందని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ డి రాజా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉపన్యాసం ప్రజాస్వామ్య పోరాటాలకు ఊపునిచ్చే విధంగా ఉందని రానున్న కాలంలో రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకికవాద రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించుకున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు.

# ఖమ్మంలో కదం తొక్కిన కామ్రేడ్స్

**ఎర్రబారిన ఖమ్మం**

**ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే**

**నభూతో నా భవిష్యత్తులా జనసేవాదళ్ కవాత్**

**ఆకట్టుకున్న కళారూపాలు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మంలో కామ్రేడ్స్ కదం తొక్కారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలతో ఖమ్మం పుర వీధులు కిటకిటలాడాయి. ప్రతి ఒక్కరూ అరుణ పతాకాన్ని చేతబూని ఎర్రని వస్త్రాలు ధరించి ఖమ్మంకు తరలి రావడంతో ఖమ్మం ఎర్రబారింది. ఉదయం ఎనిమిది గంటల నుంచే సుదూర ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు ఖమ్మం చేరుకున్నారు. నాగపూర్ తమిళనాడు పుదుచ్చేరి కేరళ రాష్ట్రాల నుంచి కూడా పార్టీ కార్యకర్తలు సభకు హాజరయ్యారు. ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారులన్ని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల రాకతో దిగ్బంధించబడ్డాయి. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే కనిపించాయి. ఖమ్మం నగరంలోకి చేరుకునేందుకు ట్రాఫిక్ జామ్ కావడంతో కిలో మీటర్ల కొద్ది నడిచి కార్యకర్తలు ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు. వందలాది వాహనాల్లో పార్టీ కార్యకర్తలు తరలి రావడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో యువత తరలి రావడం విశేషం. జనసేవాదళ్ కార్యకర్తలే కాకుండా బహిరంగ సభకు వచ్చిన వారిలో యువత ఎక్కువగా ఉన్నారు. క్రమశిక్షణగా మూడు కిలో మీటర్ల మేర నడిచి బహిరంగ సభా స్థలికి చేరుకున్న యువత నాయకుల ఉపన్యాసాలకు ప్రజానాట్యమండలి పాటలకు అలిసి పోకుండా కేరింతలు కొట్టారు. వందేమాతరం శ్రీనివాస్ అలపించిన ఎర్రజెండా ఎర్రజెండా ఎన్నియాల్లో పాటకు యువత ఊగిపోయింది. పూనకం వచ్చినట్లుగా బహిరంగ సభా స్థలి మొత్తం అరుణ పతాకాలను ఊపుతూ ఒక సరికొత్త వాతావరణాన్ని సృష్టించారు. యువత ఊపు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఒక్కింత ఆశ్చర్య పోయారు. యువత హాజరైన తీరు చూస్తుంటే వందేళ్లు కాదు మరో వందేళ్లయినా సమ సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం కోసం పోరాడతామన్న భావన స్పురిచింది. వందేళ్ల ఉత్సవాలు చూడాలని వందల కిలో మీటర్ల మేర ప్రయాణించి 70 నుంచి 80ఏళ్లు పైబడిన వృద్దులు, గతంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసినా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నాయకత్వం సభకు హాజరయ్యారు.





**మూడు ప్రదర్శనలు - వేల మంది జనం :**

బహిరంగ సభ సందర్భంగా ఖమ్మంలో మూడు ప్రదర్శనలు నిర్వహించారు. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలు ఖమ్మం పుర వీధుల్లో కదం తొక్కారు. వరుసుకు నలుగురు చొప్పున నిలబడిన ప్రదర్శన రెండు కిలో మీటర్ల మేర ఉండడంతో ప్రదర్శనను పెద్ద సంఖ్యలో నగర పౌరులు తిలకించారు. ముఖ్యంగా యువ మహిళల కవాతు ఆకట్టుకుంది. చిన్నారులు కదం తొక్కుతూ లెఫ్ట్ రైట్ అంటూ నడుస్తూ ఉత్తేజాన్ని ఇచ్చారు. పదేళ్ల లోపు బాలలు సైతం ప్రదర్శనలో పాల్గొని భవిష్యత్తు తరం మాదేనంటూ మరో వందేళ్లయినా కమ్యూనిస్టు పార్టీకి డోకా లేదని తమ కవాతుతో నిరూపించారు. జనసేవాదళ్ కార్యకర్తల కవాతుకు సిపిఐ అగ్ర నేతలు పల్లా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, గుజ్జుల ఈశ్వరయ్య, చాడ వెంకటరెడ్డి, నెల్లికంటి సత్యం, బాగం హేమంతరావు తదితరులు నేతృత్వం వహించారు. జనసేవాదళ్ కార్యకర్తల తర్వాత సింగరేణి కార్మికులు, యువ మహిళలు, పర్స పద్మ నేతృత్వంలో నాగళ్లు చేతబూనిన రైతులు కోయ, లంబాడ, జానపద నృత్య కళాకారులు, వందలాది మంది డప్పు కళాకారులు ప్రదర్శనలో పాల్గొన్నారు. బతుకమ్మలతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ తర్వాత న్యాయవాదులు, వైద్యులు, యువజన, విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో ప్రదర్శన సాగింది. ఖమ్మం నయాబజర్ కళాశాల నుండి మరో ప్రదర్శన ప్రారంభమైంది. నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమైన ప్రదర్శన మయూరిసెంటర్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. ఈ ప్రదర్శనకు రాష్ట్ర సహాయ కార్యదర్శి తకెళ్లపల్లి శ్రీనివాసరావు, బోస్, కె. శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు నేతృత్వం వహించారు. మూడవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైంది. శ్రీశ్రీ విగ్రహం నుంచి రోటరీ నగర్, మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. జాతీయ సమితి సభ్యులు ఎస్కె సాబీర్పాషా, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు నేతృత్వం వహించారు.

## సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరాలి

**బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగుర వేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు పార్టీ కార్యకర్తలకు హిత బోధించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సూర్యాపేట పట్టణ బిజెపి సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ తో కలసి నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు అభ్యర్థుల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీని వేశామని చెప్పారు.ఈ ఎన్నికలలో పోటి చేసే అభ్యర్దులు తమ పేర్లను కమిటికి ఇవ్వాలని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులలో వార్డు కమిటీలు వేయాలని,పార్టీ కార్యాలయాలు ప్రారంభం చేసి,ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు.ఈ ఎన్నికల కోసం జిల్లా స్థాయి నాయకులను మాత్రమే వార్డుల ఇంచార్జిలుగా నియమిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, కేంద్ర నిధులతో గ్రామాలలో రోడ్లు చేస్తుందని చెప్పారు. పట్టణంలో అమృత్ పథకం ద్వారా పార్కులను అభివృద్ధి చేస్తున్నారని, అండర్ గ్రౌండ్ నిర్మాణానికి, జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని అన్నారు. సూర్యాపేటకు రైల్వే లైన్ పై కేంద్రం సర్వే చేసిందని, త్వరలోనే రైల్వే లైన్ పనులు కూడా జరుగుతాయని చెప్పారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులపై వార్డులలో విస్తృతంగా ప్రచారం చేయాలని, సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా న్నారని,బిజెపి నాయకులంతా కలిసి పనిచేసి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని,బిఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి కిషన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ,సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు సంఘటితంగా ఉండాలి



**నూతన సర్పంచులకు సన్మానం**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్,ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39 మంది గౌడ గ్రామ సర్పంచులను సన్మానించి మాట్లాడారు.పాలకులు బిసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని,మద్యం దుకాణాల్లో అన్నింటిని గౌడులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.గౌడుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కాంపాటి రాధాకృష్ణ, దేశగాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణగంటి వెంకటేశ్వర్లు,మెంచ్ కనకమల్లు, పులుసు సాయిబాబు అల్లాడి సత్యనారాయణ, కొండ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్, మొక్క రమేష్,లింగాల రవి, సురభి శ్రీధర్, చౌగాని వెంకన్న, సాయిబాబా, సుధగాని నాగేశ్వరావు, పులుసు వెంకటయ్య,రేసు శ్రీనివాస్, కక్కిరేణి నాగయ్య, శనగాని వెంకన్న, బెల్లంకొండ శ్యామ్, చీకూరి అనిల్,జర్నలిస్ట్ లు గునగంటి సురేష్,రాగిరి మల్లేష్, ఉయ్యాల నర్సయ్య,తండు వెంకటేష్,దోసపాటి అజయ్, గుడిపూడి రామకృష్ణ, కాటం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డి మండల లింగాయత్ మండల అద్యక్షుడిగా పూడూరి శ్రీనివాస్..

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



మిడిదొడ్డి మండల లింగ యూత్ నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షుడిగా పూడూరి శ్రీనివాస్, గౌరవ అద్యక్షండిగా రాజమౌళిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అద్యక్షుడు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ లింగ బలిజ మన మిరుదొడ్డి మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని.

సిద్దిపేట నుండి మన మలుపల్లికి మన కులస్తులు పెద్దలు వీరశైవ లింగాయత్ లింగ బలిజ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. వీరశైవ లింగాయత్ మండల కమిటీ ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సుమారు ఇరవై నుండి ముప్పై మంది వరకు అందరూ వచ్చి కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండలంలో లింగాయత్ ఆధ్వర్యంలోసమస్యల పరిస్కారానికి ఎల్లవెళలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అద్యక్షుడితో పాటు మండల వీరశైవ లింగాయత్ సభ్యులు గాజుల రాజమౌళి, పూడూరి రమేష్, పూడూరి భాస్కర్, పూడూరి వీరభద్రస్వామి, పూడూరి రాజు, పూడూరి వీరేష్, ఆంజనేయులు, పూడూరి కృష్ణ, పూడూరి మహేష్, దినేష్, నరేష్,.పూడూరి సుభాష్, సురేష్. పూడూరి రవి, అజేయ్, కార్తిక్, రఘు, చింటూ తదితరులు పాల్గోన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం..

**సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు తిరుమలగిరి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎస్ఐ వెంకట్ రెడ్డి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

# చరిత్ర లేని వారు దేశభక్తులా

**ప్రజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం**
**ట్రంప్ తీరును ఎర్ర జెండా అడ్డుకుంటుంది**
**అమెరికాను ప్రశ్నించే శక్తిని మోడీ కోల్పోయారు**
**సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి. రాజా**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజా మాట్లాడుతూ వందేళ్లు త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు.



1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆర్ఎస్ఎస్ కి అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యంలోనూ ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంప్ను ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు. సామ్రాజ్యవాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మెక్సికో కోలంబియా క్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంప్ను ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.

రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాకాటి శ్రీహరి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్ గిరిశర్మ అనిరాజా ప్రకాష్ బాబు సందోష్ బాబు పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం రామకృష్ణ పాండా కె రామకృష్ణ, కుల్దేవ్, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె నారాయణ సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు ఈటి నర్సింహ సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఎస్కె సాబీర్ పాషా వనజా నాగేశ్వరరావు సత్యనారాయణ ఎంఎల్సి ఎన్ సత్యం ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి

**నిదానపల్లి గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

క్షేత్రస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయడానికి వాడవాడన పార్టీ జెండా ఆవిష్కరిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నిదానపల్లి గ్రామంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం నరేంద్ర మోడీ ప్రభుత్వం వలనే అభివృద్ధి బాట పడుతున్నాయని గ్రామపంచాయతీలకు నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామపంచాయతీ అకౌంట్లోనే వేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో మౌలిక వసతులు రోడ్లు ఇతర నిర్మాణాలు ప్రతి ఒక్కటి బిజెపి ప్రభుత్వం సహాయ సహకారాలతోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు అంజయ్య డోగిపర్తి సుభాష్, ఏల చంద్రశేఖర్, మదూరి ప్రభాకర్ రావు, పల్లపు దుర్గయ్య, రాపోలు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టే రమేష్ ,కార్యదర్శులు గన్నెబోయిన మధు, రేపాక లింగస్వామి, బాత్క నరేష్, చానకొండ మల్లికార్జున చారి, మద్దెపూరి ఐలయ్య, బోనగిరి వెంకటేష్, పోషబోయిన మాధవ్ తదితరులు ఉన్నారు.

## నేడు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన

**రూ.257.27 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.257.27 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు.

**మంత్రి పర్యటన వివరాలు**

**కాగజ్నగర్లో:** కాగజ్నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే రూ.26 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను 30 పడకల నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయనున్న పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

**వాంకిడి మండలంలో:** వాంకిడి మండలంలోని ఇందాని గ్రామంలో రూ.200 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్కు మంత్రి శంకుస్థాపన చేస్తారు. తర్వాత వాంకిడి కేజీబీవీలో రూ.67.50 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారు. అనంతరం వాంకిడి కలాన్ జడ్పీహెచ్ఎస్లో రూ.2.30 కోట్లతో నిర్మించనున్న బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేస్తారు. ఏహెచ్ఎస్ (బాలికల)లో రూ.60 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను, రూ.1.56 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) భవనాన్ని, చిన్నగూడ గ్రామంలో రూ.13.50 లక్షలతో నిర్మించిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే, జైత్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొంటారు.

**ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రూ.26 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి మంత్రి భూమిపూజ చేస్తారు. అనంతరం ఆసిఫాబాద్ రోజ్ గార్డెన్లో నిర్వహించే ఏఎంసీ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరవుతారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు తరలిన చేర్యాల నాయకులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్అండ్ బీజీఎన్ ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభకు ఆదివారం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్ మిట్ట మండలాల నుండి వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. భారతదేశ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల సుదీర్ఘమైన పోరాటాల చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. రాబోయే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ సభలు ఎంతగానో దోహదపడతాయని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. ఈ సభలకు ఐదు లక్షల మంది కార్యకర్తలు, 40 దేశాల అగ్ర నాయకులు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. శతాబ్ది ఉత్సవాలకు తరలిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి,వలబోజు నరసింహాచారి,కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, సుకోజు రజిత, కత్తుల జానకి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి,ఎగుర్ల ఎల్లయ్య, బంగారు ప్రేమ్ కుమార్, జి. నర్సయ్య, సత్తయ్య, మల్లేశం, నర్సిరెడ్డి,యాదగిరి, శ్రీకాంత్, మహేష్,శేఖర్,తదితరులు ఉన్నారు.

## మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సిహెచ్ యాదయ్య



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ. మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగిందని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజల పట్ల ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్టుగా తెలియజేశారు. జడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ నాయకులు అందరూ సిద్ధం కావాలని ఈ యొక్క సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

## విశ్వకర్మ బిడ్డలకు సన్మానం

**లేబర్,హెల్త్,కార్డుల పంపిణీ**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలోని మొనప్ప గుట్ట మొనేశ్వర ఆలయం ప్రాంగణంలో ఆదివారం విశ్వకర్మ సంఘం ఘన సమావేశం నిర్వహించబడింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విశ్వకర్మ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన పోటీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో కొత్తగా ఎన్నికైన అభ్యర్థులకు పెద్ద ఎత్తున సన్మానించారు. అంతకు ముందు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా విశ్వకర్మ పెద్దలు ప్రసంగిస్తూ విశ్వకర్మలు రాజకీయంగా, విద్య, వ్యాపారం మరియు సామాజిక రంగాల్లో ముందుండాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా సాయం అందించాలని, పెద్దలు తమ అనుభవంతో పిల్లలకు మార్గనిర్దేశం సేవ చేయాలని పేర్కొన్నారు. ప్రతిసారి మాధిరిగానే అమావాస్య రోజున భోజనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లేబర్ కార్డుల దరఖార్తులు, హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం కార్యక్రమం చేపట్టారు.విశ్వకర్మకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సంఘం తరపున ఎల్లప్పుడు అండగా ఉ ఒటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నాగేంద్రచారి, రాజప్ప చారి, గోవింద్ చారి, రాఘవేంద్రచారి, సౌభగ్య, వెంకటప్ప చారి, పరబ్రహ్మం, బాలు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డుమెంబర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ సర్పంచిని సన్మానించిన ప్రభుత్వ విప్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా శెట్టే కొమురయ్యను ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి సత్కరించి మోమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. కురుమ సామాజిక వర్గం నుండి ఇప్పుడిప్పుడే ప్రజా ప్రతినిధులుగా ఎదుగుతున్నారన్నారు. వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది కాబట్టి నేడు ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కురుమ సామాజిక వర్గం నుండి అనేకమంది ముందుకు వచ్చి ప్రజాప్రతినిధులుగా రాణించాలని,కురుమ సామాజిక వర్గంలో వ్యక్తులు ఇతరులపై కాకుండా వారి సొంత కష్టాన్ని నమ్ముకుని జీవిస్తుంటారన్నారు. అలాంటి వ్యక్తులు రాజకీయాలల్లోకి వస్తే ప్రజలకు మరింత అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలిపారు. అనంతరం సర్పంచ్ కొమురయ్య మాట్లాడుతూ.. ఇంత పెద్ద కార్యక్రమంలో తనను గుర్తించి సన్మానించడం అదృష్టంగా భావిస్తూ నన్ను సర్పంచ్ గా గెలిపించిన రాంపూర్ గ్రామ ప్రజలకు శక్తి వంచన లేకుండా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# ముగిసిన సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్

**విన్నర్లకు, రన్నర్లకు బహుమతులు**
**అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**



రాబోయే తరాలకు యువకులే ముఖ్యమని వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం లోని అలియాబాద్, ముడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో యువకుల కోసం నిర్వహించిన సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఆదివారం అలియాబాద్ మున్సిపల్ కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్ లో అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలకు నిర్వహించిన సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ తండా, అనంతరం గ్రామాలకు నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో లింగాపూర్ తండా టీం విజయం సాధించింది. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని అలియాబాద్, లాల్ గడి మలక్ పేట్ గ్రామాలకు ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా లాల్ గడి మలక్ పేట్ టీం విజయం సాధించింది.

ఈ టోర్నమెంట్లో విన్నర్ టీమ్ కు 25వేల నగదు తో పాటు కప్, రన్నర్ కు 15 వేలతో పాటు కప్ ను ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ యువతను చైతన్యం పరిచేందుకు ఈ టోర్నమెంట్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. యువత మున్ముందు ఇలాంటి టోర్నమెంట్ లో పాల్గొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు.

**రద్దైనా ఎల్లంపేట్ మున్సిపల్ సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్**

సంక్రాంతి సంబరాలు భాగంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని గ్రామాల యువకులకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ రద్దు అయ్యింది. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన నాటినుండి సాఫీగానే సాగినా ఆదివారం జరగాల్సిన ఫైనల్ మ్యాచ్ లో గందరగోళం వల్ల రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం బర్మాజిగూడ లోని క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించిన శ్రీరంగవరం టీమ్, డబిల్ పూర్ బి టీమ్ సెమీ ఫైనల్ మ్యాచ్ లో గందరగోళం జరగడంతో సమయం కూడా లేకపోవడంతో టోర్నమెంట్ ను రద్దు చేస్తున్నట్లు అక్కడికి విచ్చేసిన మల్లారెడ్డి తెలిపారు.

# భూకబ్జాదారుల నుండి రక్షణ కల్పించండి

**పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**

**హనుమకొండ అక్షిత ప్రతినిధి:**



భూకబ్జాదారుల నుండి ప్రాణ రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని బాదితురాలు శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి పోలీసులను ఆశ్రయించింది. అయితే ఫిర్యాదు స్వీకరించి విచారణ అధికారులుగా వచ్చిన పోలీసులు మాత్రం పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్న తనకు న్యాయం చేయకుండా తప్పుడు దృవపత్రాలు సృష్టించిన వారికి వత్తాసు పలుకుతున్నారని బాదితురాలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పైగా అక్రమంగా భూమి కబ్జా చేస్తున్నారని తనపై దాడి చేశారని ఫిర్యాదు చేస్తే మీరు కోర్టుకెళ్ళమని ఉచిత సలహా ఇస్తున్నారని ఆమె వాపోయింది. బాదితురాలి కదనం ప్రకారం వివరాల్లోకి వెళితే హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన వైద్యుల సమ్మిరెడ్డిస్వరూప దంపతులకు ఇద్దరు సంతానం ఒక కూతురు,ఒక కుమారుడు, వీరికి వివాహం కాగా కుమారుడు విదేశాలలో స్థిరపడ్డాడు. సమ్మిరెడ్డి మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణిలో ఉద్యోగం చేసి ఇటివలే పదవీ విరమణ పొందాడు. ప్రస్తుతం దంపతులిద్దరు చింతగట్టు క్యాంపులోనే నివాసముంటున్నారు. వీరికి అనంతసాగర్ శివారులో 74/బి, 73/ఎ/1, 77/ఎ/1, 78/బి సర్వే నెంబర్లలో మొత్తం 4-03 ఎకరాల భూమి ఉంది. గత 40 సంవత్సరాలుగా ఉద్యోగ రీత్య మంచిర్యాలలోనే ఉండడంతో వీరి భూమి పై పాలివారి కన్ను పడింది. ఎలాగైన ఈ భూమిని కొట్టేయాలన్న దురాలోచనతో ఇదే గ్రామానికి చెందిన వైద్యుల తిరుపతిరెడ్డి మంచిర్యాలలో ఉద్యోగం చేస్తున్న వైద్యుల సమ్మిరెడ్డికి తెలియకుండానే గతంలోనే 1-13 గుంటల వ్యవసాయ భూమిని సమ్మిరెడ్డి తండ్రి మల్లారెడ్డికి మాయమాటలు చెప్పి తిరుపతిరెడ్డి అక్రమంగా ఆర్వోఆర్లో చేయించుకున్నారు. వైద్యుల తిరుపతిరెడ్డికి మరో సోదరుడు వైద్యుల ప్రతాపడ్డికి పంపకాల విషయంలో తరచూ గొడవలు మెదలయ్యాయి. తిరుపతిరెడ్డి అక్రమంగా కబ్జా చేసుకొని మోసపూరితంగా ఆర్వోఆర్ చేసుకున్న భూమిని తన సోదరుడు ప్రతాపరెడ్డికి ఇవ్వకుండా తానే అనుభవిస్తున్నాడు. ఇద్దరు సోదరులకు సమాన వాటాలు రాకపోవడంతో వీరి మధ్య గొడవలు పోలీసు స్టేషన్ వరకు వెళ్లాయి. ఈ క్రమంలోనే వారిద్దరు ఒక్కటై పాలివాడైన వైద్యుల సమ్మిరెడ్డి భూమిపై కన్ను పడింది. పంట సాగుకు నీరు లేక పడావు పడి ఉన్న భూమిని ఎలాగైన కబ్జా చేయాలన్న దురాలోచనతో తప్పుడు పత్రాలు సృష్టించి సమ్మిరెడ్డి భూమిని అక్రమంగా కబ్జా చేస్తే ఇద్దరికి సమాన వాటాలు వస్తాయని వారికి దుర్బుద్ధి పుట్టింది. ఈ క్రమంలోనే సమ్మిరెడ్డి వారసత్వం ద్వారా అతని భార్య వైద్యుల స్వరూపకు పట్టాపాసు పుస్తకం ఉందని గ్రహించిన ప్రతాప్ రెడ్డి, తిరుపతిరెడ్డి సోదరులిద్దరు హద్దులు తొలగించి క్రమంగా కబ్జా చేసేందుకు కుట్ర చేశారు. ఈ క్రమంలోనే గత గతేడాది డిసెంబర్ నెలలో వైద్యుల స్వరూపకు సంబందించిన భూమిని సాగు చేశారు. ఈ విషయం తెలిసిన స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా హద్దులు నిర్ణయించేందుకు మండల సర్వేయర్ కు దరఖాస్తు చేసుకుంది. దీంతో ప్రతాప్ రెడ్డి, తిరుపతిరెడ్డిలిద్దరితో పాటు వారి కుటుంబ సభ్యులు మండల సర్వేయర్ ను సర్వే చేయకుండా అడ్డుకొని ఇబ్బందులకు గురిచేయడం మొదలుపెట్టారు. పలుమార్లు సర్వేకు రాగా వారిని అడ్డుకుంటున్నారని బాదితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయి ఎనప్పటికి న్యాయం జరగలేదు. స్వరూప తన ప్రయత్నాన్ని వదులుకోకుండా న్యాయం కోసం పోరాడుతూనే ఉంది. 17వ తేదీ శనివారం ప్రతాపరెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రమీలు కలిసి స్వరూప పట్టాభూమిని మరికొంత భాగాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం తెలిసిన బాదితురాలు అడ్డుకుంది. ఈ క్రమంలోనే ఘటన స్థలానికి చేరుకున్న స్వరూపను వారు నానా బూతులు తిడుతూ దాడి చేయగా బాధితురాలు 100 డయల్ కు కాల్ చేసి రక్షణ కోరింది. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాదితురాలికి అండగా నిలిచి రక్షణ కల్పించారు. అనంతరం బాదితురాలు ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఆదివారం విచారణకు వెళ్ళి భూమి వివరాలను స్థానిక తహశీల్దారు రిపోర్టు తీసుకొని బాదితురాలికి న్యాయం చేయాల్సింది పోయి కబ్జాదారులకే వంతపాడినట్లు బాదితురాలు ఆవేధన వ్యక్తం చేస్తోంది. నిజానికి పట్టాపాసు పుస్తకాలు ఉండి కబ్జాలో సాగు చేసుకోవాల్సిన బాదితురాలు కబ్జాదారులు సాగు చేస్తుండగా అడ్డుకుంటున్నందుకు విచారణాధికారులు రెవెన్యూ అధికారుల రిపోర్టు లేకుండానే కోర్టుకు వెళ్లమనడంలో తిరకాసు ఏంటని బాధిత కుటుంబ సభ్యులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ విషయంపై వరంగల్ పోలీసు కమిషనర్ ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# పేట జిల్లాను రద్దు చేస్తే అగ్గి రాజేస్తాం

**మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి**

**జిల్లా ఎస్పీ,జిల్లా కోర్టు భవనాలు టెండర్లు రద్దు,**

**జిల్లా రద్దు కుట్రలో భాగమే**



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**

నారాయణ పేట జిల్లాను రద్దు చేస్తే అగ్గి రాజేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

నారాయణపేట జిల్లాను రద్దు చేస్తే.. పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని రాజస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి నారాయణపేట జిల్లాను సాధించుకుందామని అలాంటి జిల్లాను కుట్రపూరితంగా రద్దు చేస్తామంటే సహించే ప్రసక్తి లేదని బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ ఎస్ నారాయణపేట పట్టణ ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో ఏర్పాటు అయినటువంటి నారాయణపేట జిల్లా నేటికీ ఎనిమిది సంవత్సరాలు కావస్తుందని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఈ ప్రాంతం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్నటువంటి నారాయణపేట జిల్లాను మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి జిల్లాను రద్దు చేయడం సబాబు కాదని అయన అన్నారు. నారాయణపేట జిల్లా కొనసాగుతుందని అలాంటి అభివృద్ధి చెందుతున్న నారాయణపేట జిల్లాను ఎంతవరకు న్యాయమని అయన అన్నారు.రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ మధ్యకాలంలో అసెంబ్లీలో రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాలు అశాస్త్రీయ పద్ధతుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని.. అలాంటి జిల్లాలను 17 జిల్లాలుగా మార్చి మిగిలిన 12 జిల్లాలను రద్దు చేసే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అయన అన్నారు. రాబోయే బడ్జెట్ సెషన్స్ లో రద్దయ్య జిల్లాలకు సంబంధించి రిపోర్ట్ అడిగే అవకాశాలు ఉన్నాయని, నారాయణపేట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్ నగర్ బహిరంగ సభలో మా పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడిన తర్వాత జిల్లాల రద్దు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తగ్గిందని ఆయన అన్నారు. నారాయణపేట జిల్లాకు ఎస్పీ కార్యాలయం, జిల్లా కోర్టు టెండర్లు అయినప్పటికీ వాటిని రద్దు చేస్తూ నేటికీ కొత్త టెంట్లను పిలవలేదని వీటన్నిటిని గమనిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాల, నారాయణపేట,వనపర్తి జిల్లాలను రద్దు చేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తోందన్నారు. నారాయణపేట పట్టణంలో గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేసిన ప్రగతి ఏమీ లేదని అయన అన్నారు. నూతనంగా నిర్మిస్తున్నటువంటి కలెక్టర్ కార్యాలయం చుట్టుపక్కల పెద్దపెద్ద భవంతులను ఏర్పాటు చేసుకున్నారని, జిల్లాను రద్దు చేస్తే ఈ భవంతులకు విలువ ఏమీ ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, కన్నా జగదీష్,సాగర్ చెన్నారెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



తాటి చెట్టుపై నుండి పడి ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం కొమ్మాయిగూడెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వీరమల్ల శంకరయ్య తండ్రి పాపయ్య అనే గీత కార్మికుడు వృత్తినిర్వహణలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అతనిని రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా తీవ్ర గాయాలు కాగా నల్లగొండ ప్రభుత్వ దవఖానకు తరలించారు. కాగా, నిరుపేద కుటుంబానికి చెందిన శంకరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడ కులస్థులు కోరుతున్నారు.

## హుస్నాబాద్‌ను టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తా

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**



జిల్లలగడ్డ లో అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని మహాసముద్రం గండి,సర్వాయి పాపన్న కోట లు భైరవ స్వామి గుడి ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తాం.

రాబోయే కాలంలో కరీంనగర్ ,సిద్దిపేట ,హనుమకొండజనగాం జిల్లాలకు మధ్యలో ఉన్న హుస్నాబాద్ లో మరింత అభివృద్ధి చేస్తాం..

గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తాం. హుస్నాబాద్ లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం.250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. పీజీ కాలేజీ వస్తుందని ప్లాస్టిక్ ను నిషేధించి స్టీల్ వస్తువులు వాడాలి.రూపాయి ఖర్చు లేకుండా నియోజకవర్గం మొత్తం స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని ప్లాస్టిక్ లో తినం అని అందరూ ప్రతిజ్ఞా చేయాలి.ప్లాస్టిక్ వాడితే కాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయని తెలిపారు.హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా మార్చడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఏనుగుల రాకేష్ రెడ్డి



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాలకు, జాతరలకు, ఉత్సవాలకు తెలంగాణ గడ్డ పెట్టింది పేరు. అనునిత్యం ఎక్కడో ఒకచోట ఉద్యమం, ఉత్సవం, జాతరలు జరుగుతాయని, ప్రజలు వ్యవసాయంలో కానీ తమ వృత్తిలో కానీ విజయం సాధించడం తో భగవంతుడికి కృతజ్ఞతతో మొక్కులు చెల్లించుకుంటారని గుర్తు చేశారు.గంగరేగు చెట్టుకింద వేసే పెద్ద పట్నం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని, బండ సొరికల్లో వెలసిన బండారు మల్లన్న సుధిమాను గుండు తెలంగాణ ప్రజల ఆత్మ విశ్వాసానికి, తెగింపుకు నిలువుటద్దం అని కొనియాడారు.ఉద్యమ సమయంలో, ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ జాతరకు, సంస్కృతులకు, ఉత్సవాలకు పూర్వ వైభవం తేవడం జరిగింది. సంక్షేమం అభివృద్ధి జోడెడ్లు గా కేసీఆర్ చేసిన పాలన ప్రజల సంపదను రెట్టింపు చేశాయి. రైతుబంధు, రైతు భీమా సాగునీటి, త్రాగునీటి తిప్పలు తీరాయి. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్ పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాబట్టి, మళ్ళీ ఆ రోజులు రావాలని రాకేష్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, వీరన్న పేట గ్రామ

ఉప సర్పంచ్ కిరణ్, రాజేందర్ రెడ్డి, స్థానిక నాయకులు ఆకుల రాజేష్ గౌడ్, కర్క మహేందర్ రెడ్డి, తాండ్ర అంజనేయులు, పండగ రమేష్, దేవయ్య, చింతం శ్రీను, చిర్ర సుమన్ గౌడ్, రవీందర్ రెడ్డి, సుకాంత్, రాజేష్, పురుషోత్తం యాదవ్, కార్తీక్ రెడ్డి, అఖిల్ రెడ్డి, వినయ్, నవీన్ రెడ్డి, విజయ్, వంశీ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బయలుదేరిన సీపీఐ శ్రేణులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామం నుండి ఖమ్మంలో జరిగే వంద సంవత్సరోత్సవ ముగింపు బహిరంగసభకు ఆదివారం సిపిఐ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం నుండి 6 స్కూలు బస్సులు బయలు దేరారు.

సిపిఐ ఆవిర్భవించి భారత గడ్డపై 100 సంవత్సరాలు సజీవంగా ఉంటూ పేద ప్రజల సమస్యలు రైతు సమస్యల మీద కార్మిక సమస్యల మీద అనేక ప్రజా పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. పార్టీ 100 సంవత్సరాల కాలంలో చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో సిపిఐకి పూర్వ వైభవం వచ్చే విధంగా ఈ బహిరంగసభలో రూపకల్పన చేస్తారని, భూమి ఉన్నంతవరకు సిపిఐ ఉంటుందన్నారు

కేంద్ర ప్రభుత్వం బిజెపి అవలంబిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు కార్యక్రమంలో మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం లింగంపల్లి సైదమ్మ గువ్వల అంజయ్య ఎండి రహీం అంజమ్మ బంటు రేణుక, ఎర్ర ప్రమీల, లత బంటు దేవి వరప్రసాద్ సులోచన బొబ్బ వెంకటేశ్వర్లు యాదగిరి కట్ట ఇద్దయ్య శంకర్ మర్రి తిరుపతయ్య సునీత చింతమల్ల సుశీల ఎండి మీరా అన్నపూరి నర్సమ్మ అన్నపూర్ణ నర్మదా చందనబోయిన వరుణ్ పాల్గొన్నారు

## ఖబడ్దార్ ఎబిన్ రాధాకృష్ణ

**మచ్చలేని రాజకీయ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి పై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల మురళి తీవ్రంగా ఖండించారు. నిన్న ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తొలి పలుకులతో ఉ ప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై మీకున్న అక్కసుతో లేనిపోని కథనాలు వండివడ్చారు ప్రజాపాలన తో రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకులు భట్టి విక్రమార్క దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి ఉన్నతమైన పదవిలో ఉండటం ఇష్టం లేకే మీ దొర అహంకారంతో బడుగు బలహీన వర్గాల నాయకుడు భట్టి పై కావాలని పని కట్టుకుని ఇష్టారాజ్యంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోబోరని భేషరతుగా క్షమాపణలు చెప్పాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి డిమాండ్ చేశారు.

## ఖమ్మం జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఖమ్మం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ వడ్డేం విజయ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు పరిధిలో వివిధ మండలాల్లో వివిధ గ్రామాల్లో పలుచోట్ల ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సినీ నట సర్వభౌముడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషిచేసిన అపర భగీరథుడు 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకొని అప్పటినుండి మొదలు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి సుపరిపాలన సాగించిన వారు ప్రపంచ దేశాలకు తెలుగు రాష్ట్రాలను తెలుగును పరిచయం చేసిన మహానుభావుడని వారు రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నాయకులు ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్ లలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు వెళ్లి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు గుత్తా సీతయ్య వనమా వాసు కొండబాల కరుణాకర్ మల్లెంపాటి అప్పారావు ప్యారిస్ వెంకన్న వాసిరెడ్డి భాస్కరరావు మంద వెంకట నారాయణ కూచిపూడి జై కన్నెటీ పృధ్వీ గుండపిన్ని నాగేశ్వరరావు పెనుగొండ ఉపేందర్ నల్లమల శ్రీనివాస్ నున్నా నవీన్ చుండూరు రాజేశ్వరి మందపల్లి రజిని పాలడుగు కృష్ణ ప్రసాద్ నాగార్జున శ్రీను తాడిశెట్టి స్వాతి మేకల సత్యవతి కామ అనిత మంగమ్మ లావణ్య ఝాన్సీ సంపత్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం, అక్షిత న్యూస్:**




క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు

మేరాజుద్దిన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి, మంచి క్రీడాకారులుగా ఎదగాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించిన వైవిఆర్ యువసేన సభ్యులను, బహుమతి దాతలను అభినందించారు. ప్రథమ బహుమతి కృష్ణానగర్ టీమ్, ద్వితీయ బహుమతి డివిఎంసిసి నడిగూడెం, తృతీయ బహుమతి

వై వి ఆర్ యువసేన నడిగూడెంలకు దాతలు బహుమతులను నగదుతో పాటు షీల్డ్ లను అందజేశారు. కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్,మొదటి బహుమతి దాత కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,ద్వితీయ బహుమతి దాత, పసుపులేటి శ్రీనివాస్,తృతీయ బహుమతి ధాత ఎలుగూరి కిరణ్, బెస్ట్ బహుమతి దాత గడ్డం కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,బాణాల నాగరాజ్,పల్లా వెంకటరెడ్డి, ఆసిఫ్,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, కాసాని మాధవి గోపి నాథ్, నీటి సంఘం చైర్మన్ వెంకటేశ్వర్లు,పిడి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఇంతియాజ్, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం

**అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి**

**పొన్నం ప్రభాకర్**
**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**



హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.హుస్నాబాద్ పట్టణంలోని అన్ని వార్డులలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ లో గతంలో 171 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఇప్పుడు 372 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని,గతంలో 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు రాలేదని,మొదటి విడత ఇళ్లు పూర్తవుతున్నాయని అన్నారు. ఇల్లు రాలేని వారు అప్లికేషన్ పెట్టుకోవాలి.రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్నవారందరికీ ఇల్లు ఇస్తున్నామని

కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.500 కి గ్యాస్ అందిస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని,

3520 మంది మహిళలకు కోటి 13 లక్షల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.

## క్రీడలు మనప్రాంతానికి గౌరవం తెస్తాయి : మోడీ జయమ్మ కృష్ణయ్య



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పోరండ్ల గ్రామంలో. గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. క్రీడలు ఆయా ప్రాంతాలకు ఎంతో గౌరవాన్ని వన్నెను చేకూర్చుతాయని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తెలియజేశారు. 18-01-26 నుండి 21-01-26 వరకు యొక్క క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నట్టుగా తెలియజేస్తూ గెలుపొందిన వారికి మంచి బహుమతులు ఇవ్వబోతున్నట్టుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు

**మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్ వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలకు బీజేపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధి తప్పా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. స్వంతంగా చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజల సమస్యలపై శ్రద్ధ లేకుండా వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పని అయిపోయిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పార్టీకి అధికారమూ, ప్రభావమూ లేదని అన్నారు. దేశంలోనే గుర్తింపు లేని పార్టీకి ఓటు వేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉ ండదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని, బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఈటల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి, జిల్లా ఇంచార్జ్ సామరంగారెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ మోహన్ రెడ్డి, గొనె శ్రీనివాస్ జిల్లా సెక్రెటరీ నరేందర్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శైలజ హరి, మాజీ ఎంపీపీ గణేష్, సీనియర్ నాయకులు నందారెడ్డి, పోచయ్య, సుధాకర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073